www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
శుక్రవారం | 31 | అక్టోబర్ | 2025
పేజీలు : 8

## సమరశీల పోరాటాల వేదిక

# ఏఐటియుసి

**-నేడు ఆవిర్భావ దినోత్సవం**

**-పెరిగిన శ్రమ దోపిడీ.. కరువైన పని భద్రత**




బ్రిటిష్ పాలనలో నిర్బంధం కొనసాగుతున్నప్పుడు పరాయి పాలనలో కార్మిక వర్గం మగ్గుతున్నప్పుడు కార్మికుల పక్షాన ప్రశ్నించే గొంతుకగా ఆవిర్భావించిన ఆలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటియుసి) సమరశీల పోరాటాల వేదికగా వినతికెక్కింది. 1920 అక్టోబర్ 31న ముంబాయిలో ఆవిర్భావించిన ఏఐటియుసి భారతదేశంలో తొలి ట్రేడ్ యూనియన్, తొలి నాళ్లలో లాలాలజపతిరాయ్ బాప్టిస్టా ఎన్ఎం జోషి, దివాన్ చలాల్ తదితరులు నాయకత్వ బాధ్యతల్లో ఉండగా జవహార్‌లాల్ నెహ్రూ, సుభాష్‌చంద్రబోస్, ఇతర కాంగ్రెస్ నాయకులు సైతం ఏఐటియుసి కార్యక్రమాల్లో పాల్గొనే వారు. బ్రిటిష్ పాలనలో కార్మిక వెతలను చూసిన అప్పటి కార్మిక నేతలు స్వాతంత్ర్యం వస్తే తప్ప ఈ వెతలు తప్పవని సంపూర్ణ స్వాతంత్ర్యానికి పిలుపునిచ్చారు. అక్టోబర్ మహా విప్లవం విజయవంతం తర్వాత మారిన ప్రపంచ పరిణామాల నేపథ్యంలో సామ్యవాద ఆలోచనలతో ఏఐటియుసిని ముందుకు నడిపించారు. దేశంలో ప్రధాన నగరాల్లో కార్మిక సమస్యల పరిష్కారం కోరుతూ స్వాతంత్ర్యానికి పూర్వమే సమ్మెలు, హత్తాల్, బంద్‌లు నిర్వహించిన ఘన చరిత్ర ఏఐటియుసిది. మీరట్ సహా కార్మిక సంఘ నేతలపై కుట్ర కేసులు బనాయించడంతో పాటు పలువురిని జైళ్ల పాలు చేశారు. ఏఐటియుసి 105 సంవత్సరాల సుదీర్ఘ చరిత్రలో చారిత్రిక పోరాటాలకు నాయకత్వం వహించడంతో పాటు కార్మికుల పక్షాన అనేక పోరాట విజయాలను అందుకున్నది. కార్మికుల హక్కుల కోసం, సంక్షేమం కోసం పోరాడి పలు పథకాలను సాధించడంతో పాటు నిత్యం కార్మిక సమస్యలపై స్పందించి కార్మికులను పోరాటాలకు కార్యోన్ముఖులను చేస్తున్న ఏకైక సంఘం ఏఐటియుసి.

### సంక్లిష్ట స్థితిలో దేశ కార్మిక వర్గం...

దశాబ్ద కాలంగా భారతదేశ కార్మిక వర్గం సంక్లిష్ట స్థితిని ఎదుర్కొంటున్నది. ప్రపంచీకరణ ప్రభావం. పాలకుల విధానాలు కార్మిక వర్గంపై తీవ్ర ప్రభావాన్ని చూపాయి. ముఖ్యంగా మోడీ పాలనలో హక్కుల హననం మొదలైంది. స్వాతంత్ర దేశంలో అనేక దశాబ్దాల పాటు పోరాడి సాధించుకున్న హక్కులను మోడీ ప్రభుత్వం హరించివేసింది. నాలుగు లేబర్ కోడ్‌ల పేరుతో కార్మిక చట్టాలను కాలరాస్తున్నది. ప్రధానంగా శ్రమ దోపిడీ కూడా పెరిగింది. శ్రమకు తగిన వేతనం లభించడం లేదు. ప్రభుత్వ రంగంలో నియామకాలు లేకపోవడం, కాంట్రాక్టీకరణ, అవుట్‌సోర్సింగ్, తాత్కాలిక నియామకాల మాటున పాలక వర్గాలు చట్టబద్ధంగానే శ్రమ దోపిడీకి పాల్పడుతున్నాయి. మోడీ పాలనలో ప్రభుత్వ రంగం కుచించుకుపోయి కార్పోరేట్ కబంధ హస్తాలలో చిక్కుకున్న వేళ ప్రైవేటు సంస్థలలో పని చేసే కార్మికుల పరిస్థితి మరింత దయనీయంగా మారింది. బతుకుదెరువు కోసం మరో ప్రత్యామ్నాయం లేక పనిచేసే వారిని పీల్చిపిప్పి చేస్తున్నారు. ఇదే సమయంలో పని భద్రత కూడా కరువైంది. ఎప్పుడు ఏ ఉద్యోగం పోతుందో తెలియని పరిస్థితి. ప్రభుత్వ రంగ సంస్థల విక్రయాలు పారిశ్రామిక రంగంలో పెరిగిన కార్పొరేటీకరణ నేపథ్యంలో సంఘటిత అసంఘటిత కార్మికులు సమరశీల పోరాటాలకు సన్నద్ధం కావాల్సిన సమయమిది. ప్రపంచ వ్యాప్తంగా పోరాడకుండా ఏ హక్కులు సాధించలేదన్న వాస్తవాన్ని నిరంతరం మననం చేసుకుంటూ శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పని భద్రత కోసం సమరశీల పోరాటాలకు సిద్ధం కావాల్సి ఉంది. సమరశీల పోరాటాల వేదిక కార్మిక వర్గపు పోరాట చుక్కాని ఏఐటియుసి ఆధ్వర్యంలో పోరాటాలను మరింత బలోపేతం చేయాల్సి ఉంది. నియంతలను మట్టి కరిపించిన కార్మిక వర్గ పోరాటాలు మరోసారి పురుడుపోసుకోవాలి. ప్రపంచీకరణ ప్రభావం పోరాటతత్వాన్ని చంపే ప్రయత్నం చేస్తుంది. దీని నుంచి బయటపడే ప్రయత్నం చేయాలి. సమరశీల పోరాటాల వేదిక ఏఐటియుసి ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పోరాటాలకు పునరంకితం కావాలి.

-ప్రజాపక్షం/ఖమ్మం



## ఎంత కష్టం.. ఎంత నష్టం..!



**-వరి రైతు ఆశలపై 'మొంథా' నీళ్లు**

**-రైతన్నపై పగబట్టిన ప్రకృతి**

**-ఈ ఏడాది పంటలన్నీ వర్షార్పణం**

**ప్రజాపక్షం/ ఖమ్మం :** రైతన్నకు ఎంత కష్టం ఎంత నష్టం. ఒక పంట పోతే మరో పంట ఆదుకుంటుందిలే అన్న ఆశ ఉండేది. ఈ ఏడాది అన్ని పంటలు అతివృష్టికి దెబ్బతిన్నాయి. ఏది మిగలలేదు. అంత వర్షార్పణమే. ఖరీఫ్ సీజన్ ప్రారంభం నుండి ప్రకృతి పగబట్టినట్లు వ్యవహరించింది. తొలుత మెట్ట

మిగతా 2లో..

## మున్నేరుకు పోటెత్తిన వరద

**-పరివాహక ప్రాంతాలు జలమయం**

**-ఖమ్మం నగరంలో నీట మునిగిన పలు కాలనీలు**

**-బోనకల్ రోడ్డుపైకి చేరిన మున్నేరు వరద నీరు**

2లో



## ఎకరానికి రూ. 50వేల నష్టపరిహారం అందించాలి




**-20 శాతం తేమ ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలి**

**-బిసి రిజర్వేషన్‌పై బిజెపి ధ్వంద వైఖరి**

**-రాష్ట్ర సమస్యల పరిష్కారంలో కేంద్రం వివక్ష**

**-సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ**

**ప్రజాపక్షం/ఖమ్మం :** వర్షాలకు దెబ్బతిన్న పంటలకు ఎకరాకు రూ. 50వేల చొప్పున ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ డిమాండ్ చేశారు. వర్షాల వల్ల ధాన్యంలో తేమ శాతం పెరిగిన దృష్ట్యా 20 శాతం తేమ ఉన్న కొనుగోలు చేయాలన్నారు. గురువారం ఖమ్మంలోని సుందరయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జాన్‌వెస్లీ మాట్లాడుతూ పంట చేతికి వచ్చే సమయంలో వర్షాల పాలయ్యాయన్నారు. వేలాది ఎకరాల పంటలు నీట మునిగాయన్నారు. ఎకరాకు రూ. 30వేల నుంచి రూ. 60వేలకు పైగా రైతులు నష్టపోయారన్నారు. రోడ్లపై ధాన్యం ఆరబెట్టిన రైతులు

మిగతా 2లో..

## నష్టపోయిన వారిని ప్రభుత్వం ఆదుకుంటుంది



**-ముందే అంచనాలు వేసి సహాయక చర్యలు చేపట్టాం**

**-అప్రమత్తంగా ఉన్న జిల్లా యంత్రాంగానికి అభినందనలు**

**-పంట నష్ట వివరాలు త్వరితగతిన సేకరించాలి**

**-రాష్ట్రంలో 4.50 లక్షల పంట నష్టం**

**-తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం**

**-మున్నేరు వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన మంత్రి తుమ్మల**

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** మొంథా తుఫాన్ కారణంగా నష్టపోయిన ప్రజలకు, రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని, తుఫాన్ ప్రవాహన్ని ముందే అంచనా వేసి సహాయక చర్యలు చేపట్టామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ప్రాణ నష్టం

మిగతా 2లో..

# ఎంత కష్టం.. ఎంత నష్టం..!

(మొదటిపేజీ తరువాయి)

పంటలను దెబ్బతీసింది. అపరాలను అసలు కాత, పూత లేకుండానే చేసింది. ఎక్కడో ఒక చోట కాస్తే అది చేతికి రాకుండా వర్షానికి దెబ్బతిన్నాయి. పత్తి రైతు తొలి నాళ్ల నుంచి నిన్న మొన్నటి వరకు ఎదురితే. ఇప్పుడు పండిన ఆ కొద్ది పంట అమ్ముకునే పరిస్థితి లేదు. ఇటువంటి సమయంలో ఏపుగా పెరిగి భూమికి పచ్చని రంగు వేసినట్లు ఆకుపచ్చ వర్ణంతో కదలాడిన వరి పంటను చూసి ఇదైనా ఆదుకుంటిదిలే అని స్థిమితపడ్డాడు. వరిపై ఆశలు పెంచుకున్నాడు. మెట్ట పంటలను దెబ్బతీసిన ప్రకృతికి పగచల్లారినట్లు లేదు. మొంథా తుఫాన్ రూపంలో ఒక్కసారిగా విరుచుకుపడింది. కోతకు వచ్చినవి కొద్ది రోజుల్లో కోతకు వచ్చేవి మొత్తం చాప చుట్టినట్లు నేలవాలాయి. వాటిపై నుంచి నీరు పారుతుండడంతో పైరు పాచిపోతుందన్న ఆందోళన వ్యక్తమవుతుంది. వ్యవసాయ రంగంలో యాంత్రీకరణ వచ్చింది. వరి గతంలో మాదిరి కూలీలతో కోయించి గుళ్లు వేసి నూర్పిడి చేసే పరిస్థితి లేదు. యంత్రాలతో వరి కోతలు కోయిస్తున్నారు. ఇప్పుడు కింద పడిన వరిని కోయడం యంత్రాలతో సాధ్యం కాదు. ఒకవేళ కోసినా ధాన్యం నాణ్యత కోల్పోతుంది. ఒకవేళ మనుషులతో కోయించాలన్న ఆలోచన వచ్చినా కూలీలు దొరికే పరిస్థితి లేదు. యూరియా కోసం అష్టకష్టాలు పడి అధిక ధరకు కొనుగోలు చేసి సాకిన పంట ఇలా కావడంతో ధాన్యం పండించే రైతులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఇప్పటికే ఎకరాకు రూ. 25వేల నుంచి రూ. 30వేల పెట్టుబడి పెట్టారు. నాణ్యత దెబ్బతింటే ప్రైవేటు వ్యాపారులతో పాటు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో కూడా కొనే పరిస్థితి లేదు. ఈ నేపథ్యంలో వరి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులను అన్ని విధాలా ఆదుకోవాలని తక్షణం ఎకరాకు రూ. 20వేల నష్టపరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు.

## కొత్త బస్టాండ్ వద్ద రోడ్డు ప్రమాదం

### -ఇద్దరు మృతి




**ప్రజాపక్షం/ ఖమ్మం :** ఖమ్మం బైపాస్ రోడ్డులోని కొత్త బస్టాండ్ సమీపంలో గురువారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మరణించారు. వేగంగా వచ్చి న లారీ బస్సును ఢీకొని ఆ తర్వాత పక్కనే ఉన్న ఆటోను ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఉపేందర్ (39), రామకృష్ణ (28) అక్కడికక్కడే మరణించారు. ఉపేందర్ ది బోనకల్ మండలం తూటికుంట కాగా రామకృష్ణ ది ఎర్రుపాలెం మండలం కొత్తపాలెం అని సమాచారం. లారీ డ్రైవర్ నిర్లక్ష్యంగా నిద్ర మత్తులో నడపడంతో రాజమండ్రి నుంచి హైదరాబాద్ వెళ్తున్న బస్సును తొలుత ఢీకొంది. బస్సులో ప్రమాద సమయంలో 45 మంది ప్రయాణికులు ఉన్నారు. బస్సును ఢీకొన్న లారీ అంతే వేగంగా వచ్చి ఆటోను ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నష్టపోయిన వారిని ప్రభుత్వం ఆదుకుంటుంది





(మొదటిపేజీ తరువాయి)

లేకుండా అప్రమత్తంగా ఉన్న జిల్లా యంత్రాంగానికి మంత్రి తుమ్మల అభినందనలు తెలిపారు. గురువారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్‌తో కలిసి ఖమ్మం నగరంలోని కాల్వొడ్డు వద్ద మున్నేరు వరద ప్రవాహన్ని పరిశీలించారు. అనంతరం మున్నేరు వరద ప్రభావిత ప్రాంతాల్లో మంత్రి పర్యటించి ముంపు కాలనీలలో పరిస్థితులు పరిశీలించారు. నయాబజార్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించి బాధితులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ తుఫాన్ ప్రవాహన్ని ముందే అంచనా వేసి సహయక చర్యలు చేపట్టామన్నారు. వరంగల్, కరీంనగర్ జిల్లాల్లో క్లౌడ్ బరస్ట్‌తో భారీ వరదలు ఎగువ నుంచి మున్నేరుకు వచ్చాయన్నారు. ప్రాణ నష్టం లేకుండా అప్రమత్తంగా ఉన్న జిల్లా యంత్రాంగాన్ని మంత్రి అభినందించారు. కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం సమర్థవంతంగా పని చేసిందన్నారు. వరద తగ్గుముఖం పట్టాయక సహాయక చర్యలు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తయితే మున్నేరు వరద గండం నుంచి శాశ్వత పరిష్కారం లభిస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ముంపు ప్రాంత బాధితులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూస్తామన్నారు. అధికారులు అప్రమత్తంగా ఉంటూ వరదను అంచనా వేస్తూ ప్రజలను జాగ్రత్త పరుస్తూ సహాయక చర్యలు చేపట్టాలన్నారు.

### నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటాం...

తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మొంథా తుఫాన్ ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా 4.50 లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లినట్లు ప్రాథమికంగా సమాచారం అందిందన్నారు. పూర్తి స్థాయిలో పంట నష్టం సర్వే చేసిన తర్వాత పంట నష్టం వివరాలు కొంత పెరగవచ్చునని తెలిపారు. ఖమ్మం జిల్లాలో 62వేల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లినట్లు ప్రాథమికంగా అధికారులు గుర్తించారన్నారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 10వేల నష్టపరిహారం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి ప్రతి రైతును ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, అదనపు కలెక్టర్ డా॥ పి.శ్రీజ, ఖమ్మం కార్పోరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎకరానికి రూ. 50వేల

# నష్టపరిహారం అందించాలి

(మొదటిపేజీ తరువాయి)

వరదతో పంట కొట్టుకుపోయి నష్టపోయారన్నారు. అనేక చోట్ల ఆస్తి, ప్రాణ నష్టాలు సంభవించాయన్నారు. పత్తికి కూడా తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. వరి, మొక్కజొన్న, పత్తి వంటి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు.తక్షణమే ప్రభుత్వం పంట నష్టం అంచనా వేసి ఎకరాకు రూ. 50వేల నష్టపరిహారాన్ని అందించాలన్నారు. స్థానిక ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని జాన్‌వెస్లీ డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి వైఖరి కారణంగానే ఇది అమలు కావడం లేదన్నారు. బిసి రిజర్వేషన్ విషయంలో పార్లమెంటులో బిల్లు పెట్టాలన్నా, రాజ్యాంగ సవరణ జరగాలన్న కేంద్ర ప్రభుత్వం పరిధిలోనే ఉందన్నారు. బిసి రిజర్వేషన్ విషయంలో బిజెపి ధ్వంద వైఖరిని అవలంభిస్తుందన్నారు. ఫీజు రీయంబర్స్‌మెంట్ చెల్లింపుల్లో రాష్ట్ర ప్రభుత్వ తీరు సరిగ్గా లేదన్నారు. ఎనిమిదివేల కోట్లకు రూ. 1200 కోట్లు చెల్లిస్తామని ప్రభుత్వం చెప్పి చెల్లించకపోవడంతో ప్రైవేటు విద్యా సంస్థల్లో చదివే విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని దీనితో నష్టపోతున్నారన్నారు. నిరుద్యోగ జేఏసి ఆందోళనకు ప్రభుత్వం మద్దతునిస్తుందన్నారు. రాష్ట్ర సమస్యల పరిష్కారంలో కేంద్రంలోని బిజెపి నిర్లక్ష్య పూరిత వైఖరిని అవలంభిస్తుందన్నారు. బనకచర్ల విషయంలో ఆంధ్రా, తెలంగాణ వాటాలు తేల్చలేదన్నారు. రాష్ట్రానికి బడ్జెట్ కేటాయింపుల్లో కేంద్రం అన్యాయం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, ఎండి అబ్బాస్, రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీరాంనాయక్, వై. విక్రం, బుర్రి ప్రసాద్, రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాదినేని రమేష్, బొంతు రాంబాబు, యర్రా శ్రీనివాసరావు, నవీన్‌రెడ్డి, పిట్టల రవి తదితరులు పాల్గొన్నారు.

## 3.5 కేజీల గంజాయి స్వాధీనం

### ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు




**ప్రజాపక్షం/ఖమ్మం:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపిఎస్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన చైతన్య (డ్రగ్స్ పై యుద్ధం) కార్యక్రమంలో భాగంగా ప్రజల్లో చైతన్యం రావడంతో ప్రజలు ఇచ్చిన సమాచారం మేరకు మణుగూరు గాంధీ బొమ్మ సెంటర్లో గల చల్ల శ్రీనివాస్ ఇంట్లో గంజాయి ఉందని సమాచారం ఇవ్వగా ఉన్నత అధికారులకు తెలియజేసి గవర్నమెంట్ పంచుల సమక్షంలో డీఎస్పీ ఉత్తర్వుల మేరకు చల్లా శ్రీనివాస్ ఇంటిని సోదా చేయగా ఇంట్లో 3.5 కేజీల గంజాయి దొరకగా, అతన్ని విచారించగా తన అన్న కొడుకు అయిన చల్ల సతీష్ తన స్నేహితుడు రేపాకుల సాగర్ కలిసి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలంటే గంజాయి అమ్మితే వస్తాయని చెప్పి వారిద్దరూ సీలేరు నుండి గంజాయి తీసుకువచ్చి అమ్ముతుంటారు అని చల్లా శ్రీనివాస్ కూడా అమ్ము కోవచ్చు అనే ఉద్దేశంతో ఇంట్లో నిల్వ ఉంచగా ప్రజలు ఇచ్చిన సమాచారం మేరకు బుధవారం సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో చల్ల శ్రీను ఇంట్లో గల 3.5 కేజీ ల గంజాయి స్వాధీన పరుచుకొని శ్రీనివాస్ పై, సీలేరు నుండి గంజాయి తీసుకు వస్తున్నటువంటి చల్లా సతీష్, రేపాకుల సాగర్ పై కేసు నమోదు చేయటం జరిగింది. చల్లా శ్రీనివాస్‌ను గురువారం రిమాండ్ పంపించడం జరుగుతుందని పోలీస్‌లు తెలిపారు. అంతకు ముందు చల్లా సతీష్, సాగర్‌లను ములుగు జిల్లా పోలీసులు అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# మున్నేరుకు పోటెత్తిన వరద





**ప్రజాపక్షం/ ఖమ్మం :** మొంథా తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షాలతో మున్నేరుకు వరద పోటెత్తింది. మున్నేరు పరివాహక ప్రాంతంలోని మహబూబాబాద్, వరంగల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురవడంతో బుధవారం సాయంత్రం నుంచి క్రమేపి పెరిగిన మున్నేటి వరద గురువారం ఆరు గంటల సమయానికి 28 అడుగులకు చేరుకుంది. ఎగువ ప్రాంతంలో కాస్త స్థిరంగా ఉన్నప్పటికీ దిగువ ప్రాంతంలో నెమ్మదిగా పెరుగుతుండడం గమనార్హం. మున్నేరుకు భారీగా వరద రావడంతో నగరంలోని పలు కాలనీలు నీట మునిగాయి. మున్నేరుకు ఇరువైపులా ఉన్న కాలనీల్లోకి నీరు చేరడంతో బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి నిరంతరం వరద పరిస్థితులను పర్యవేక్షిస్తూ అధికారులకు సూచనలు చేస్తున్నారు. రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మున్నేరు ప్రభావిత ప్రాంతాలలో పర్యటించారు. భారీ నష్టం వాటిల్లకుండా తగు జాగ్రత్తలు తీసుకున్న అధికార యంత్రాంగాన్ని అభినందించారు. వరద తగ్గిన తర్వాత నష్టం అంచనా వేసి బాధితులకు అండగా నిలవాలని ఆయన సూచించారు. మున్నేరు వరద ఖమ్మం బోనకల్ రోడ్డుపైకి చేరడంతో ఖమ్మం బోనకల్ మధ్య రాకపోకలను నిలిపివేశారు. అర్థరాత్రి నుంచి మున్నేరుకు వరద తగ్గే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

## వ్యక్తి అదృశ్యం..కేసు నమోదు

**ప్రజాపక్షం/ఖమ్మం :** అశ్వాపురం పోలీస్ స్టేషన్‌లో వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు చేశామని అశ్వాపురం ఎస్‌హెచ్ఓ అశోక్‌రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని మిట్టగూడెం గ్రామానికి చెందిన అక్కడినపల్లి కిషోర్ ఈనెల 26వ తేదీ మధ్యాహ్న సమయంలో తన స్వగ్రామంలోని తన ఇంటి వద్ద నుండి స్కూటర్‌పై మణుగూరు వెళ్లి తిరిగి రాలేదని, ఎక్కడ వెతికిన ఆ చూకి దొరకలేదని తన తండ్రి ఫిర్యాదు మేరకు అశ్వాపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా ఇతనికి సంబంధించిన వివరాలు గానీ ఆచూకీగాన్ని తెలిసినట్లయితే అశ్వాపురం పోలీస్ వారికి ఈ ఫోన్ 812682093 నంబర్లను సంప్రదించాలన్నారు.

# ముంపు ప్రాంతాలను వీడండి : సిపి



ప్రజాపక్షం/ఖమ్మం క్రైం : మున్నేరు వరద ముంపు ప్రాంతాల్లోని ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని పోలీసు కమిషనర్ సునిల్ దత్ సూచించారు. రెండురోజులుగా కురిసిన వర్షాలకు తోడు ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షానికి మున్నేరుకు వరదపోటెత్తింది. గురువారం ఒక్కసారిగా వరద ప్రవాహం పెరగడంతో అధికారులు మూడవ ప్రమాద హెచ్చరికలు జారీ చేయడంతో పోలీసులు అప్రమత్తమై బుధవారం రాత్రి నుంచి లోతట్టు ప్రాంతాలైన కాల్వబడ్డు, బొక్కలగడ్డ, ధ్వంసలాపురం కాలనీ తదితర లోతట్టు ప్రాంతాల ప్రజలను సిపి ఆదేశాల మేరకు పోలీసు అధికారులు వివిధ వాహనాలపై సురక్షితప్రాంతాలకు తరలించారు. సిపి సునిల్‌దత్ బొక్కలగడ్డ, వెంకటేశ్వరనగర్ ప్రాంతాన్ని సందర్శించి ఇళ్లల్లో ఉన్నవారిని ఆటోలు, వ్యాన్‌లపై నాయ

**- పునరావాసకేంద్రాలకు బాధితుల తరలింపు**



బజార్ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలించారు. ధ్వంసలాపురం వద్ద బోనకాల్‌రహదారిపై వరదనీరు ప్రవహిస్తుండటంతో ఖమ్మం అర్బన్ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి రాకపోకలను నిలిపివేశారు. వరద ఉధృతి తగ్గేవరకూ ముంపు ప్రాంత ప్రజలు పోలీసులు, ఎన్‌డిఆర్ఎఫ్ బృందాలకు సహకరించాలని సిపి కోరారు. సిపి వెంట అడిషనల్ డిసిపి ప్రసాదరావు, ఏసిపి రమణమూర్తి, త్రీటౌన్ సిఐ మోహన్‌బాబు ఉండగా ధ్వంసలాపురం వద్ద ఖానాపురం హవేలీ సిఐ భానుప్రకాష్, ఆయా స్టేషన్ల పోలీసు సిబ్బంది ఉన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అత్యవసరమైతే స్థానిక పోలీసులకు, డయల్ వందకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు.

# వరద ప్రాంత ప్రజలు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి



ప్రజాపక్షం/ఖమ్మం వైద్యవిభాగం: తుఫాన్ వల్ల నీటమునిగిన ప్రాంతాల్లోని ప్రజలు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిణి డాక్టర్ బి కళావతిబాయి అన్నారు. తుఫాన్ ప్రభావం గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రభావితమైన ఖమ్మం నగరంలోని 47వ డివిజన్‌లో బొక్కలగడ్డ ఏరియాలోని మంచికంటి నగర్

**-వైద్య శిబిరాన్ని సందర్శించిన డిఎంఅండ్‌హెచ్ఓ**

ఆర్సీ, మున్నేరు ఒడ్డు ప్రాంతాలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డాక్టర్ బి కళావతిబాయి గురువారం సందర్శించి ప్రజలతో మాట్లాడారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ముందు జాగ్రత్తగా ఇళ్లలోకి వచ్చిన వరద నీరు త్రాగునీటి వనరులతో కలుషితం కాకుండా చూసుకోవాలని, తాజాగా వండిన వేడి ఆహారాన్ని తీసుకోవాలని, ఆహార పదార్థాలను సురక్షితంగా నిల్వ చేసుకోవాలని, గోరువెచ్చని నీరు తాగాలని, జలుబు, దగ్గు, జ్వరం, తలనొప్పి, ఒళ్లునొప్పులు, విరోచనాలు, వాంతులు తదితర అనారోగ్య సమస్యలు సమీప ప్రాంతంలో వైద్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని సందర్శించి తక్షణ వైద్య సేవలు తీసుకోవాలని, దోమలు పుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం నయాబజారు స్కూల్‌లో ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని పరిశీలించి, ఓపి వివరాలను తనిఖీ చేశారు. శిబిరంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగమణి, హెల్త్ సూపర్‌వైజర్లు జయపాల్, శారద, ఏఎన్ఎం శిరీష తదితరులు పాల్గొన్నారు.

# బిసి రిజర్వేషన్లు సాధించే వరకు ఉద్యమం ఆగదు



ప్రజాపక్షం/మధిర : స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు విద్యా ద్యోగ ఉపాధి రంగాల్లో 42శాతం రిజర్వేషన్ సాధించేంత వరకు ఉద్యమిస్తామని బిసి హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు స్పష్టం చేశారు. గురువారం మధిర సిపిఐ కార్యాలయంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు రవితో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా వెల్లువెత్తుతున్న బిసి ఉద్యమాన్ని అణగదొక్కేందుకు ప్రయత్నం చేస్తున్న బిజెపి నిజస్వరూపాన్ని బిసిలతో పాటు ఎస్సీ, ఎస్టీ మైనార్టీలు గమనించాలని, ఇటీవల కొంతమంది కొన్ని పత్రికలు కొంతమంది ఉద్యమకారులు బిసిలకు ఎస్సీలకు వ్యతిరేకంగా ఉన్నారని వ్యాఖ్యలు చేస్తున్నారని, అది నిజం కాదన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగతో పాటు అనేకమంది ఎస్సీ నాయకులు ప్రొఫెసర్ ఖాసీం, డాక్టర్ విశారదన్, మహారాజ్ లాంటి అనేకమంది బిసి ఉద్యమానికి ఇప్పటికే మద్దతు ప్రకటించారని, బిసి ఉద్యమానికి బలహీనపరిచేందుకు బిజెపిలోని కొంతమంది కావాలనే ఇలాంటి కట్టుకథలు ప్రచారం చేస్తున్నారని, ప్రజా ఉద్యమాలు ఏనాటికి అపజయం పాలుకావనేది చరిత్ర చెబుతున్న సత్యం అని ఆయన ఉద్ఘాటించారు. తెలంగాణలో 52శాతం ఉన్న బిసిలకు రాజ్యాధికారం చేతికి వస్తే బిసిలకు కావాల్సిన అన్ని రకాల చట్టాలు అమలు చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బిసిలు తమ సత్తా చాటాలని, క్షేత్రస్థాయిలో ఉద్యమాలు నిర్మాణం చేయాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో బిసిహక్కుల సాధన సమితి నాయకులు చిలకరాజు, శ్రీనుకొమ్మరాజు, వెంకట్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓరుగంటినగర్‌లో విరాళాల సేకరణ



ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ : ఏదులాపురంమున్సిపాలిటీపరిధిలోని వరంగల్‌క్రాస్‌రోడ్‌లో గల ఓరుగంటినగర్‌లో అక్కడి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో విరాళాల సేకరణ గురువారం చేపట్టారు. డిసెంబర్ 26న ఖమ్మంలో నిర్వహించనున్న సిపిఐ పార్టీ 100వసంతాల వేడుకల్లో భాగంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మిడకంటి చిన్న వెంకటరెడ్డి, జిల్లా సమితి సభ్యులు ఓరుగంటి శేషగిరి, వెంపటి సురేందర్, సిపిఐ మండల సమితి సభ్యులు దండి రంగారావు, మామిడి శంకర్‌రెడ్డి, వెన్నం భాస్కర్, రాయల అప్పయ్య, విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

## నష్టం అంచనా వేసి పరిహారం అందించాలి : సిపిఐ



ప్రజాపక్షం/ ఖమ్మం : మొంథా తుఫాన్ కారణంగా జిల్లా వ్యాప్తంగా జరిగిన నష్టాన్ని అంచనా వేసి పరిహారం అందించాలని సిపిఐ ఖమ్మం జిల్లా సమితి డిమాండ్ చేసింది. ఈ మేరకు సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ నేడొక ప్రకటన విడుదల చేశారు. మొంథా తుఫాన్ కారణంగా వరి పంటకు జిల్లా వ్యాప్తంగా భారీ నష్టం వాటిల్లిందని రైతులు పెట్టుబడులు పెట్టి పంట చేతికి వచ్చే సమయంలో తుఫాన్ నిండా ముంచిందని సురేష్ తెలిపారు. నదులు, ఏర్ల పరివాహక ప్రాంతాల్లో భారీ నష్టం వాటిల్లిందని ఆయన తెలిపారు. ఇదే సమయంలో మిర్చి ఇతర ఉద్యానవన పంటలకు కూడా నష్టం జరిగిందని నష్టం అంచనాను రూపొందించి తక్షణం పరిహారం ఇవ్వాలన్నారు. పెట్టుబడి జరిగిన పంట నష్టం ఆధారంగా పరిహారాన్ని నిర్ణయించాలన్నారు. మున్నేరు వరద కారణంగా ఖమ్మం నగరంలో పలు కాలనీలు జలమయమయ్యాయని మున్నేరు బాధిత ప్రజలకు కూడా అంచనాల తర్వాత పరిహారం అందించాలన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో గుంతలు పూడ్చివేత



ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ : ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్‌క్రాస్‌రోడ్ చౌరస్తాలో గల ఖమ్మం సూర్యాపేట రహ దారిపై ఏర్పడిన పెద్దపెద్ద గుంతలను అక్కడి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో గురువారం పూడ్చివేశారు. నెలలుగా ఈ సమస్య ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోకపోవ డంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో సిపిఐ నాయకులు దండి రంగారావు సిమెంట్, కంకర్‌ను మిక్స్ చేపించి ట్రాక్టర్ ద్వారా గుంతలపై పోపించారు. అలాగే స్వయంగా పారపట్టి ఆ గోతులను యువజనసంఘం సభ్యులు సహకారంతో పూడ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సోషల్‌మీడియా ఇంచార్జ్ రెబ్బగొండ్ల గోపి, యువజన సంఘం సభ్యులు చింతల ఉదయ్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి పోటీలకు మడుపల్లి విద్యార్థులు



ప్రజాపక్షం/మధిర : త్వరలో జరుగున్న ఖమ్మం జిల్లా స్థాయి ఆటలపోటీలకు మడుపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులుడు తోట నర్సింహారావు తెలిపారు. అండర్ 17 కబడ్డీ బాలుర విభాగంలో తోటమాల సైమన్, చింతల మల్లికార్జున్, మేడ పూర్ణచంద్రరావు, బాలికల విభాగంలో తలపరెడ్డి శ్రీలక్ష్మీ వేల్పుల లావణ్య, అండర్ 14 కబడ్డీ విభాగంలో నంద్రు అవినాష్, నంద్రు రంజిత్, బాలికల విభాగంలో మారపోగు కీర్తన, మేడా వైష్ణవి, కనకపూడి శ్రీలక్ష్మి, అండర్ 17 ఖోఖో బాలికల విభాగంలో పిల్లి అస్మిత, వేల్పుల లావణ్య అండర్ 14 ఖోఖో బాలికల విభాగంలో వేల్పుల నిశిత, పగడాల అలేఖ్య ఎంపికైనట్లు తెలిపారు. జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఆయనతో పాటు పిఇటి మాధవరావు, ఉపాధ్యాయులు అభినందిస్తూ జిల్లాస్థాయిలో కూడా మంచిగా రాణించి విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు.

## పాఠశాల విద్యార్థులకు తుపాకులపై అవగాహన



ప్రజాపక్షం/సత్తుపల్లి: మండల పరిధిలోని గంగారంలో గల 15వ బెటాలియన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని పోలీసు ఫ్లాగ్ డే 2025 దినోత్సవాలలో భాగంగా గురువారం నిర్వహించారు. ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమములో బెటాలియన్ లోని వివిధ రకాల అత్యయుధునికమైన తుపాకులను స్కూల్ పిల్లలకు ప్రొజెక్టర్ వీడియో ద్వారా వాటి సామర్థ్యం, పనితీరులను వివరించారు. ఈ సందర్భంగా బెటాలియన్ కమాండెంట్ ఏ.అంజయ్య మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఫ్లాగ్ డే కార్యక్రమాలలో భాగంగా ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించటం జరుగుతుందని, ప్రస్తుత సమాజంలో పిల్లలు అన్నిరకాల తుపాకులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించటం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ ఎస్.శ్రీధర్ రాజా, యస్.డి.రంగారెడ్డి, విశ్వశాంతి స్కూల్ కరస్పాండెంట్ బి. నాగేశ్వరరావు, డివిటి స్కూల్, గంగారం హై స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు, బెటాలియన్ అధికారులు, కానిస్టేబుల్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

## దీపికను ఆశీర్వదించిన మందకృష్ణ మాదిగ



ప్రజాపక్షం/ బోనకల్ : మండల పరిధిలోని ఆళ్ళపాడు గ్రామానికి చెందిన ఖమ్మం జిల్లా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మొండితోక అఫ్జల్ మాదిగ కుమార్తె దీపిక ఇటీవల ప్రకటించిన మెడికల్ ఫలితాల్లో కరీంనగర్‌లో ఒక మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీటు సాధించింది. గురువారం హైద్రాబాద్‌లో పద్మశ్రీ మంద కృష్ణ మాదిగను మర్యాదపూర్వకంగా కలవగా ఈ సందర్భంగా దీపికను ఆశీర్వదించి గొప్పగా చదివి మంచి వైద్యురాలుగా పేరు తెచ్చుకుని పేద ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షిచారు. ఈ సందర్భంగా మొండితోక అఫ్జల్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ఫలాలు సాధించిన తర్వాత మొదటిగా నా కుమార్తె దీపిక వైద్య విద్యలో ఎంబిబిఎస్ సీటు సాధించడం సంతోషంగా ఉందని, ఎస్సీ వర్గీకరణను సాధించిన మంద కృష్ణమాదిగకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఏఐటియుసి ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరపాలి




**ప్రజాపక్షం/ములకలపల్లి:** నేడు మండల కేంద్రంలో కార్మికుల అడ్డా వద్ద , గ్రామ పంచాయితీ కార్యాదలయం ముందు, ఆటో వర్కుల అడ్డా వద్ద ఏఐటియుసి జెండాను ఎగరవేసి కార్మికులందరూ పాల్గొనాలని ఏఐటియుసి జిల్లా కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్ కోరారు. ములకల పల్లిలోని సొసైటీ కార్యాలయం వద్ద గల హమాలీ యూనియన్ కార్యాలయంలో నకిరేకంటి పుల్లారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ దేశంలో మొట్టమొదట పుట్టినటువంటి సంఘం ఆ రోజు ఆంగ్లేయులు ఎదిరించి కార్మికుల కోసం కష్టజీవిల కోసం పుట్టిందే ఏఐటియుసి నేనని కొనియాడారు. లాలా లజపతిరాయ్, ఏంఏం జోషఙ, జవహర్లాల్ నెహ్రూ వంటి నేతలు ఈ సంఘానికి అధ్యక్షులుగా పని చేస్తూ ఈ సంఘం అభివృద్ధికి ఎంతో తోడ్పడ్డారని తెలిపారు. నేడు జరగబోయే 106 ఏఐటియుసి ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆటో డ్రైవర్లు, గ్రామ పంచాయితీ కార్మికులు అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో నకరికంటి పుల్లారావు, రావుల రమేష్, పసుపులేటి వెంకటేశ్వరరావు, మిరియాల వెంకటేశ్వరరావు, సాయి, గద్దల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## మానపల్లి విఠల్ మృతి పట్ల సంతాపం



**ప్రజాపక్షం/ఖమ్మం :** మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని శేషగిరినగర్ గ్రామానికి చెందిన సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ మానపల్లి విఠల్ బుధవారం సాయంత్రం హైదరాబాద్ ఆసుపత్రిలో మృతి చెందారు. విషయం తెలియగానే సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి, మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మి కుమారి, పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, ఏఐటియుసి గౌరవ అధ్యక్షులు తోట రమేష్, కార్యవర్గ సభ్యులు ఆధర్ల రాములు, వారి స్నేహితులు వాంకుడోత్ భాస్కర్ తదితరులు హాజరై ఎర్రజెండా కప్పి, పూలమాలవేసి విటల్ అమరహే.. అంటూ నినాదాలు చేశారు. రెండు నిమిషాలు మౌనం పాటించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్ననాటి నుండే కమ్యూనిస్టు పార్టీ ఆకర్షితుడై పార్టీలో ఉన్నారని, పార్టీ కార్యక్రమం ఏ పిలుపు ఇచ్చిన తాను హాజరయ్యే వారని, తమ కుటుంబం కూడా పార్టీ కుటుంబమని,వారు చేసిన సేవలు మరువలేనివని అన్నారు. వారు చనిపోవడం దురదృష్టకరమని, వారు ఎక్కడున్నా వారి ఆత్మ శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## రైతులు ఆందోళన చెందనవసరం లేదు



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** వర్షాల వలన పంటలు దెబ్బతిన్న రైతులు ఆందోళన చెందనవసరం లేదని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు అన్నారు. మండలం లోని సుర్దేపల్లి, కొత్తకొత్తూరు గ్రామాలలో దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. రైతులకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... తుపాన్ వలన దెబ్బతిన్న పంటల పై మంత్రి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు. మంత్రి ఆదేశాల మేరకు దెబ్బతిన్న పంటలను అధికారులతో కలిసి పంటలను పరిశీలించినట్లు తెలిపారు. రైతులు అధైర్యపడొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు సతీష్, తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల వ్యవసాయాధికారి యం.రాధమండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ, స్థానిక రైతులు గరిడేపల్లి రామారావు, బండారుపల్లి వెంకటేశ్వరరావు, పచ్చిపాల రవి, షేక్ లాల్బాబా, గడిపూడి రంగారావు, కాకాని లక్ష్మయ్య, కాకర్ల హనుమంతరావు, బలుసు హనుమంతరావు, పచ్చిపాల వెంకయ్య, షేక్ మున్నా తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ విధులు పనితీరుపై విద్యార్థులకు అవగాహన



**ప్రజాపక్షం/గుండాల :** పోలీస్ స్మారక దినోత్సవ సందర్భంగా గురువారం జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు స్తానిక పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని సిఐ ఎల్ రవిందర్ నేతృత్వంలో, ఎస్ఐ రహూఫ్ గురుకుల పాఠశాల విద్యార్థులకు అవగాహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్టేషన్లో జరుగుతున్నపోలీస్ విధులైన రిసెప్షన్, గార్డు డ్యూటి, సిసిటిఎన్ఎస్, బ్లూకోల్ట్స్, పెట్రోల్‌కార్, ఎస్‌హెచ్ఒ పనితీరును వివరించారు. అట్లాగే స్టేషన్ వ్యవహారాలు, ఇన్వెస్ట్ గేషన్ ప్రక్రియను సిఐ రవిందర్ వివరించగా విద్యార్థులు పోలీస్ స్టేషన్‌కు సంబందించిన అన్ని విబాగాలను ఆసక్తిగా పరిశీలించారు.

# చలితో గుండెకు పెనుముప్పు..!

-బిపి, షుగర్ అప్రమత్తంగా ఉండాలి
-మద్యం సేవించేవారిలో మరింత ప్రమాదం
-ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి



**ప్రజాపక్షం/ఖమ్మం వైద్యవిభాగం:** చలికాలం వచ్చిందంటే ఆరోగ్యం పట్ల చాలా జాగ్రత్తలు పాటించాలి. ఈ కాలంలో అనారోగ్య సమస్యలు ఎక్కువగా వచ్చే అవకాశాలు ఉంటాయి. చలికాలంలో గుండె జబ్బులు పెరగడం సర్వసాధారణమని చెబుతూ ఉంటారు. శీతాకాలంలో గుండెకు సంబంధించిన సమస్యలు డబుల్ అవుతాయని ఆరోగ్యనిపుణులు చెబుతున్నారు. గుండె జబ్బులు రావడానికి చాలా కారణాలు ఉంటాయి. ముఖ్యంగా వింటర్ సీజన్‌లో ఎండ కూడా తక్కువగా ఉంటుంది. దీంతో శరీరంలో ఉష్ణోగ్రత లెవల్స్ కూడా తగ్గుతూ ఉంటాయి. యువకులు కూడా ఈ సీజన్‌లో గుండె సంబంధిత సమస్యలతో బాధ పడుతున్నారు. శీతాకాలంలో గుండె జబ్బులు రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఇప్పుడు చూద్దాం.

### -గుండెపోటు ఎందుకు వస్తుంది?

చల్లని వాతారణం కారణంగా శరీరంలోని సిరలు కుచించుకుపోతాయి. అలాగే ఒక్కోసారి గట్టిపడి పోతుంటాయి. సిరలను వేడెక్కించేందుకు..రక్త ప్రవాహం పెరుగుతుంది. రక్తప్రసరణ ఎక్కువగా పెరగడం వల్ల రక్తపోటు వచ్చి గుండెపోటు ప్రమాదాన్ని కలిగిస్తుంది. ఇప్పటికే గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారికి చలికాలం మరింత ప్రాణాంతకంగా మారుతుందని చెప్పొచ్చు.

### -ఎలా జాగ్రత్త పడాలంటే..

గుండె సమస్యలు ఉన్నవారైనా..లేని వారైనా చలికాలంలో పలురకాల జాగ్రత్తలు తీసుకోవాల్సిందే. చలిలో ఎక్కువగా తిరగకపోవడమే మంచిది. ఒకవేళ తప్పనిసరి పరిస్థితులలో వెళ్లినా.. వెచ్చని దస్తులు ధరించాలి. అలాగే శరీర ఉష్ణోగ్రత స్థాయిలు పడిపోకుండా ఉంటాయి. యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండే పండ్లు, కూరగాయలు, ఆహార పదార్థాలు తీసుకోవాలి. యాంటీ ఆక్సిడెంట్లు గుండెకు మేలు చేస్తాయి.

### -వ్యాయామాలు చేయాలి..

గుండె ఆరోగ్యం మెరుగు పరిచేందుకు ప్రతి రోజూ వ్యాయామాలు తప్పకుండా చేయాలి. వ్యాయామం చేయడం కుదరకపోతే శారీరక శ్రమను జోడించాలి. ఇలా చేస్తే శరీరం, మానసిక ఆరోగ్యం రెండూ మెరుగుపడుతుంది. ధ్యానం, యోగా, రన్నింగ్, సైక్లింగ్ వంటి తేలికపాటి వ్యాయామాలు చేస్తూ ఉండాలి. వ్యాయామాలు చేయడం వల్ల బాడీ ఫిట్‌గా ఉంటుంది.

### -నీరు ఎక్కువగా తాగుతూ ఉండాలి..

వాతవరణం చల్లగా ఉందని నీటిని ఎక్కువగా తాగడానికి ఇష్టపడరు. కేవలం దాహం వేసినప్పుడు మాత్రమే నీటిని తాగుతూ ఉంటారు. ఇలా చేయడం వల్ల డీహైడ్రేషన్‌కు గురయ్యే అవకాశాలు ఉన్నాయి. అలాగే చర్మం కూడా పోడి బారిపోతూ ఉంటుంది.

### షుగర్, బిపి ఉన్నవారు జాగ్రత్త



శీతాకాలంలో శరీరంపై చల్లటి వాతావరణం ఎఫెక్ట్ పడుతుంది. శరీరానికి తగినంత రక్త సరఫరా చేసేందుకు, వెచ్చదనంగా ఉచ్చేందుకు గుండెకు పనిపెరుగుతుంది. దీంతో గుండె కండరాలకు ఆక్సిజన్, పోషకాల సరఫరా తగ్గుతుంది. దీని వల్ల బ్లడ్ ప్రెజర్ అధికమవడం, రక్తం గడ్డకట్టే ప్రమాదం పెరుగుతుంది. అందుకే గుండెపోటు రిస్క్ అధికంగా ఉంటుంది. చలికాలంలో దీర్ఘకాల వ్యాధులు ఉన్నవాళ్లు చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. మరిముఖ్యంగా షుగర్, బిపి వ్యాధిగ్రస్తులు చాలా జాగ్రత్తగా పాటించాలి. ఛాతినొప్పి, శ్వా స తీసుకోవడంలో ఇబ్బంది, ఎగువశరీర ప్రాంతాల్లో నొప్పి, వికారం, వాంతులు, కళ్లుతిరగడం, చల్లని చెమట వంటి లక్షణాలు కన్పిస్తే వైద్యులను సంప్రదించాలి. బిపి, షుగర్ పేషంట్లతో పాటు మాంసం తినేవారు, మద్యం అధికంగా సేవించేవారు యేడాది ఒక్కసారి ఈసిజీ, 2డి ఇకో, టిఎంటీ, లిపిడ్‌ప్రోఫైల్, హెచ్‌బిఏ1సి పరీక్షలు చేయించుకోవాలి. వైద్యుల సలహాలు, సూచనలు పాటించాలి.

-కిరణ్‌కుమార్ గుదిగొండ, క్లినికల్ కార్డియాలజిస్ట్
దుర్గా విరించి మల్టీస్పెషాలిటీ హాస్పటల్,
హార్ట్ అండ్ డయాబెటిక్ సెంటర్, ఖమ్మం

# గోమాతల ఆకలి కేకలు..!

-పశుగ్రాసం కోసం ఎదురుచూపు
-దాతలు స్పందించాలని వేడుకుంటున్న గోశాల నిర్వాహకులు







**ప్రజాపక్షం/సత్తుపల్లి:** ఆకలి మంటలతో గోమాతలు గగ్గోలు పెడుతున్నాయి. గోశాల వైపు వెళ్తే గోమాతలు ఆశగా చూస్తున్నాయి. వాటి ఆకలి బాధ తీర్చడానికి ఏమైనా... తెస్తున్నారేమోనని దీనమైన కళ్లతో ఎదురుచూస్తున్నాయి. వాటికే గనక మాట్లాడే శక్తుంటే... ప్రపంచమంతా వినపడేలా చెప్పుకునేవేమో. సాటి మనిషి ఆకలి బాధ తీర్చడానికి మరో మనిషి ఉన్నాడు. కానీ మూగ జీవాల ఆకలి కేకలు తీర్చడానికి ఎవరున్నారు? వాటి కడుపు నింపడానికి మంచిమనసున్న దాత కోసం ఎదురుచూస్తోన్న మూగజీవాలపై ప్రజాపక్షం ప్రత్యేక కథనం. ఆకలితో అలమటిస్తున్న మనుషుల ఆకలి తీర్చేందుకు కొందరు తమ పెళ్ళిరోజులు, జన్మదిన వేడుకలు తదితరాల సందర్భంగా ముందుకొచ్చి మానవత్వాన్ని చాటుకుంటున్నాడు. కానీ మూగ జీవాల పరిస్థితేంటి..? వాటి ఆకలి కేకలు అరణ్యరోదనగా మిగిలాల్సిందేనా మనసున్న మారాజులు నోరులేని మూగజీవాలకు పశుగ్రాసాన్ని అందించాలని గోశాల నిర్వాహకులు ప్రాధేయపడుతున్నారు. వివారాల్లోకెళితే.. సత్తుపల్లి పట్టణ శివార్లలోని పెద్ద వంతెన పక్కన గల శ్రీలక్ష్మి గణపతి ఆలయంలోని గోశాలలో గల సుమారు 30 గోవులు ఆకలికి అలమటిస్తున్నాయి. గోశాల నిర్వహణ భారమైనా నిర్వాహకులు వాటిని శ్రద్ధగా సాకుతున్నప్పటికి ఈ మధ్య కురిసిన వర్షాలకు ఉన్న కొద్దిపాటి పశుగ్రాసం తడిసి కుళ్ళిపోవటంతో గత నాలుగు రోజులుగా పశుగ్రాసం దొరకక కాలే కడుపులతో ఆకలి అలమటిస్తున్నాయి. దాతలు సహకరించి పశుగ్రాసం అందించి మూగ జీవాల ఆకలి తీర్చాలని గోశాల నిర్వాహకులు, ఆలయ ప్రదానార్చకులు సుబ్రమణ్య గురుస్వామి దాతలకు విజ్ఞప్తి చేస్తున్నారు. గోమాతలకు పశుగ్రాసాన్ని అందించవలసిన వారు 7277777229 లేదా 9966103803 నంబర్ లలో సంప్రదించాలన్నారు.

# శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను జయప్రదం చేయండి

పాండురంగాపురంలో ఇంటింటి ప్రచారంలో ముత్యాల



**ప్రజాపక్షం/ఖమ్మం :** భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాల ముగింపు సంధర్భంగా డిసెంబర్ 26వ, తేదీన ఖమ్మం నగరంలో జరిగే భారీ జనసభకు విరివిరిగా చందాలిచ్చి అన్ని వర్గాల ప్రజలు హాజరై విజయవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం పిలుపునిచ్చారు. మండల పరిధి పాండురంగాపురం గ్రామంలో గురువారం ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సంధర్భంగా విశ్వనాథం మాట్లాడుతూ భారతదేశ గడ్డపై సిపిఐకి వందేండ్లన్నారు. దీనికి గుర్తుగా శతాబ్ది మగింపు ఉత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని తొలుత గర్జించిన ఏకైక పార్టీ సిపిఐ అన్నారు. బ్రిటీష్ పాలకుల కభంధ హస్తాల నుండి దేశాన్ని విముక్తి చేసేందుకు రాజీలేని పోరాటం చేయటం వలనే ఆరోజుల్లో పార్టీపై నిషేధం విధించారని, నాయకులను కాన్పూర్, మీరట్, పెషావర్ తదితర కుట్ర కేసులు బనాయించి జైల్లో నిర్భంధించారన్నారు. వెట్టి చాకిరి విముక్తి కోసం ఆనాటి నుండి నేటి వరకు కార్మిక, ప్రజా, విద్యార్థి, యువజన, మహిళా తదితర సంఘాలను నిర్మించి పోరాటాలు చేసిన సిపిఐకి చరిత్రలో తిరిగులేని స్థానం ఉందన్నారు. అనేక ప్రజా ఉద్యమాలను వందేండ్ల మహా ప్రస్థానంలో నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు నిర్వహించిన చరిత్ర సిపిఐ సొంతమన్నారు. ఏ పార్టీకి లేని చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీదన్నారు. ప్రజా బలంతోనే వందేండ్లు మనగలిగామని మరో వందేండ్లయినా ఇదే ఉత్సాహంతో ప్రజల కోసం పోరాడుతుందని స్పష్టం చేశారు. తెలంగాణ సాయుధ పోరాటంలో పార్టీ నాయకులు ఎందరో నేలకొరిగారని అన్నారు. భుస్వాముల చెర నుండి లక్షలాది ఎకరాల భూములను స్వాధీనం చేసుకొని పేదలకు పంచిపెట్టిన ఘన చరితను లిఖించుకొన్న సిపిఐ వందేండ్ల ముగింపు ఉత్సవాలకు ప్రజలకు చందాలివ్వాలని కోరారు. మండల వ్యాప్తంగా ఉద్యోగులు, కార్మికులు, రైతులు, రైతు కూలీలు, అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా హాజరై శతాబ్ది ఉత్సవాల ముగింపు భారీ జన సభకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణ చందర్‌రావు, కార్యవర్గ సభ్యులు మన్నెం వెంకన్న, పెద్ద వెంకట రామయ్య, కోటి తిరుపతయ్య, వెంకటరత్నం, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శవంతురాలు జమిలి

-జమిలి సంస్మరణ సభలో తమ్మినేని, జాన్‌వెస్లీ




**ప్రజాపక్షం/కారేపల్లి:** ఉద్యమ నాయకులను అందించిన పురిగడ్డ భూపోరాటాల ఉద్యమ గడ్డ ఉసిరికాయలపల్లి అని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. ఇటీవల మృతి చెందిన తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ మాతృమూర్తి జమిలి సంస్మరణ సభ గురువారం సింగరేణి మండలం ఉసిరికాయలపల్లిలో మాజీ సర్పంచ్ బానోత్ బన్సీలాల్ అధ్యక్షత జరిగింది. ఈ సభలో తమ్మినేని వీరభద్రం, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీలు పాల్గొని జమిలి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ... ఉసిరికాయలపల్లి ప్రాంతంలో సిపిఎం నెరిపిన భూ పోరాటం ద్వారా భూ స్వామి పర్సా కృష్ణారావుకు చెందిన 6వేల ఎకరాల భూమిని పంచిన చరిత్ర ఉందన్నారు. తర్వాత పోరాటాల పరిణామంలో భూస్వాములే దిగివచ్చి ఉదార స్వభావం చూపారన్నారు. ఎంతో చరిత్ర ఉన్న ఉసిరికాయలపల్లి నుండి మూడ్ శోభన్ లాంటి నాయకత్వం వహించిందన్నారు. నిరుపేద కుటుంబమైనా తమ కుమారులు ఉన్నతంగా ఎదగాలని సమాజానికి సేవ చేయాలని జమిలి తపించడం గొప్ప విషయమన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ... మూడు శోభన్ లాంటి పోరాట వీరుడికి జన్మనిచ్చిన తల్లి మూడు జమిలి అని, ఆమె స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలలోకి తమ వారసులను పంపించాలని కోరారు. అంతకు ముందు జమిలి కుటుంబ సభ్యులు మూడ్ శోభన్, మోహన్, రవి, కుమార్తె లలిత, అల్లు బాలుకు సానుభూతిని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంఎల్ఏ జూలకంటి రంగారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, ఎండి అబ్బాస్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కార్యదర్శులు నున్నా నాగేశ్వరరావు, మెచ్చ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్, స్కైలాల్ బాబు, శ్రీరాం నాయక్, అన్నవరపు కనకయ్య, మాచర్ల భారతి, బండి రమేష్, ఎస్టీఎఫ్ జాతీయ కన్వీనర్ చావా రవి, పిట్టల రవి, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కోట రమేష్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్య వీరభద్రం, బంతు రాంబాబు, మాదినేని రమేష్, ఎర్రా శ్రీనివాసరావు, రేపాకుల శ్రీనివాస్, కోలగాని బ్రహ్మచారి, అన్నవరపు సత్యనారాయణ, లిక్కి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మెరుగు రమణ, ఎస్ఏ నబి, నవీన్‌రెడ్డి, బషీర్, భూక్య రమేష్, మండల కార్యదర్శి కే నరేంద్ర, వజ్జా రామారావు, కొండబోయిన ఉమావతి, ఇల్లందు మున్సిపల్ మాజీ ఛైర్మన్ డి వెంకటేశ్వర్లు, కోటమైసమ్మ దేవస్థానం ఛైర్మన్ పర్సా పట్టాభి రామారావు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు తేజ్యానాయక్, కాంగ్రెస్ మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, నాయకులు దేవ్లా నాయక్, టీటీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, టీడీపీ మండల అధ్యక్షులు పోలూరి రామారావు, నాయకులు కేసగాని రామ్మూర్తి, కేలోత్ రవి, ఆర్ మంగయ్య, కేసగాని ఉవేదర్, చందర్, సైదులు, కరపల్లి రాయమల్లు, ముక్కా సీతారాములు, కిరణ్, క్రిష్ణ, రమేష్, సురేష్, గోపాల్, అబ్బాస్, తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## 24 కేజీల గంజాయి పట్టివేత



**ప్రజాపక్షం/భద్రాచలం :** పట్టణంలోని ఆర్‌టిఏ చెక్ పోస్టు సమీపంలో అక్రమంగా తరలించుకుపోతున్న 24 కేజీల నిషేదిత గంజాయిని ఎక్సైజ్ సిబ్బంది పట్టుకున్నారు. వివరాల ప్రకారం, కెఎల్ 11ఏఆర్ 9026 నెంబర్ గల కారు అతివేగంగా వస్తుండటంతో అనుమానంతో ఆపి సోదాలు నిర్వహించగా అందులో 24.09 కేజీల గంజాయి లభ్యమైంది. దీంతో వాహనంతో పాటు తరలించుకుపోతున్న వ్యక్తి అహ్మద్ హుస్సేన్‌ను అదుపులోనికి తీసుకున్నారు. కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ దాడిలో ఎక్సైజ్ సిఐ రహీమున్నీసా భేగం, ఎస్‌డి అలీం, కె బాబు, వీ వీరబాబు, టి లలిత, నీలవేణి, ఎం కిరణ్, ఆర్ రాజేష్, మనోహర్,సుజాత,సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల చదువులకు భంగం వాటిల్లవకుండా చూడాలి



**ప్రజాపక్షం/భద్రాచలం :** గిరిజన సంక్షేమ శాఖ పోస్ట్ మెట్రిక్ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు అన్ని వసతి సౌకర్యాలు కల్పించి వారి విద్యకు భంగం వాటిల్లకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత వసతి గృహాల సంక్షేమ అధికారులపై ఉందని ఐటిడిఏ డిడి అశోక్ అన్నారు. గురువారం పిఎంఆర్‌సి సమావేశ మందిరంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడబడుతున్న పోస్ట్ మెట్రిక్ వసతి గృహాల సంక్షేమ అధికారులతో ఆయన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల వసతి గృహాల మరమ్మత్తులు, డైట్ చార్జీల నిధులు కేటాయించినట్లు తెలిపారు. ప్రభుత్వం నిబంధనల ప్రకారం తప్పనిసరిగా ఆహార పదార్థాలు అందించాలన్నారు. వసతి గృహాల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం కనిపించరాదని, ఆదేశాలు పాటించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మరమ్మత్తులు ఉంటే సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు నివేదికలు తయారు చేసి అందంచాలన్నారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట, ఇల్లెందు ఏటిడిఓలు చంద్రమోహన్, భారతీ దేవి, కార్యాలయ సిబ్బంది రామకృష్ణారెడ్డి, రంగయ్య, సంక్షేమ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పత్తి క్వింటాకు రూ.పది వేల ఇవ్వాలి




**ప్రజాపక్షం/చంద్రుగొండ:** తుఫాన్ వలన పత్తి చేలు, ఇతర పంటలు నష్టపోయారని, పత్తి క్వింటాకు ప్రభుత్వం మద్దతు ధర పది వేల రూపాయలు ఇవ్వాలని అఖిల భారత రైతు కూలి సంఘం రాష్ట్ర నాయకులు ఎస్‌కే ఉమర్ అన్నారు. గురువారం తుఫాన్ వలన నష్టపోయిన రైతుకు ఎకరానికి పది వేల చొప్పుల నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చంద్రుగొండ మండలంలోని బాల్యతండా, సామ్యతండా, వంకాయ నెంబర్ దుబ్బతండా, తదితర గ్రామాలలో అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో రైతుల వద్దకు వెళ్లి ప్రచారం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మొంథాన్ని తుఫాన్ వల్లన రైతులు పండించిన పంటలు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం కరపత్రాల ప్రచారం, గ్రూప్ సమావేశం, ప్రదన్శలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ధరావత్ బాలు, మాలోత్ రాము, శాంతి, పుల్లయ్య, రాములు, కిషన్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన పిఆర్సి రిపోర్టును ప్రకటించాలి



**ప్రజాపక్షం/కారేపల్లి:** తెలంగాణ రాష్ట్రంలోని రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన పిఆర్సి కమిటీ రిపోర్టును వెంటనే ప్రకటించి అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టిఎస్‌యుటిఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు చావ రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సింగరేణి మండలంలో వివిధ పాఠశాలలను ఆయన సందర్శించి, మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ఐదు విడతల కరువు భత్యం వెంటనే ప్రకటించాలని, దీర్ఘకాలికంగా పెండింగులో ఉన్న పదవీ విరమణ పొందిన ఉద్యోగుల పెన్షనరీ బెనిఫిట్స్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని, ఉద్యోగ, ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులైన జిపిఎఫ్ లోన్స్, పార్ట్ ఫైనల్స్, టిఎస్జిఎల్ఐ, సరెండర్ బిల్లులు, మెడికల్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని, పర్యవేక్షణాధికారి పోస్టులైన డీఈవో, డిప్యూటీ డిఈవో, ఎంఈవో పోస్టులను వెంటనే మంజూరు చేసి ఖాళీలను భర్తీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు, సింగరేణి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కెవి కృష్ణారావు, భానోత్ మంగీలాల్, మండల కార్యదర్శి ఏటుకూరి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వడ్డిస్తున్న భోజనం పరిశీలన



**ప్రజాపక్షం/కారేపల్లి:** మండల పరిధి లోని ఎంపిపిఎస్ కోమాట్లగూడెం పాఠశాలను మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులకు వడ్డిస్తున్న భోజనాన్ని మండల విద్యాశాఖ అధికారి డి జయరాజు పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. ఈకార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం టి శారద, మండల స్ట్రాంగ్ టీచర్ బి శామలా, స్కూల్ హెచ్‌ఎం బి శ్రీనివాస్, వసంత్ పాల్గొన్నారు.

## వరదల పట్ల ప్రజలను అప్రమతం చేయాలి



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** వరదల పట్ల ప్రజలను అప్రమతం చేయాలని నేలకొండపల్లి తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ యం.యర్రయ్య లు సూచించారు. మండలం లోని సుర్దేపల్లిపాలారాం వాగు ఉదృతిని గురువారం పరిశీలించారు. రెండు జిల్లాల ప్రజల మధ్య రాకపోకలు లేకుండా కట్టడి చేయాలని, కంచె ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వరద ఉదృతి ని ఎప్పటికప్పుడు తెలుసుకుని ప్రజలను అప్రమతం చేయాలని అన్నారు. అవసరమైతే ఏటి పరివాహక ప్రాంతాల ప్రజలను పునారావస కేంద్రాలకు తరలించాలని సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వరదల వలన ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ సతీష్, మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మండల వ్యవసాయాధికారి యం.రాధ, మండల పంచాయతీ అధికారిసి హెచ్.శివ, స్థానికులు గరిడేపల్లి రామారావు, బండారుపల్లి వెంకటేశ్వరరావు, పచ్చిపాల రవి, షేక్ లాల్బాబా, గడిపూడి రంగారావు, కాకాని లక్ష్మయ్య, కాకర్ల హనుమంతరావు, బలుసు హనుమంతరావు, పచ్చిపాల వెంకయ్య, షేక్ మున్నా తదితరులు పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-పునరావాస కేంద్రాల్లో మెరుగైన మౌలిక వసతులు**
**-మున్నేరు ప్రవహన్ని, పునరావాస కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్**





**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** మొంథా తుఫాన్ కారణంగా ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే వరదతో మున్నేరు ప్రవహం పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. మొంథా తుఫాన్ ప్రభావంతో ఎగువ జిల్లాలో మున్నేరు పరివాహకంలో భారీ వర్షాలు కురవడంతో మూడవ ప్రమాద హెచ్చరికతో 25 అడుగుల మేర ప్రవహిస్తున్న మున్నేరు ప్రవాహన్ని ఖమ్మం కాల్వొడ్డు వద్ద కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మేయర్ పునుకొల్లు నీరజ, అదనపు కలెక్టర్ డా॥ పి.శ్రీజ, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్యలతో కలిసి పరిశీలించారు. అనంతరం లోతట్టు ప్రాంత ప్రజల సహాయక చర్యల్లో భాగంగా నయాబజార్ స్కూల్, కళాశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ప్రజలతో మాట్లాడారు. సౌకర్యాల గురించి ఆరా తీశారు. భోజన నాణ్యత, హెల్త్ క్యాంపును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొంథా తుఫాన్ వలన భారీ వర్షాలతో ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే వరదతో మున్నేరుకు వరద ముప్పు పెరుగుతుందన్నారు. ప్రస్తుతం ఖమ్మం వద్ద 25 అడుగుల మేర ప్రవహిస్తుందని అధికార యంత్రాంగం అంత అప్రమత్తంగా ఉందన్నారు. ఎలాంటి అత్యవసర పరిస్థితి తలెత్తినా వెంటనే స్పందించేలా ఏర్పాట్లు చేశామన్నారు. ప్రజలు అనవసరంగా ముంపు ప్రాంతాలలో తిరగవద్దని తెలిపారు. అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు నీటి మట్టం అంచనా వేస్తూ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మున్నేరు ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలను అప్రమత్తం చేసి ప్రమాద హెచ్చరికలు జారీ చేయడం జరిగిందన్నారు. లోతట్టు ప్రాంత ప్రజలను ఖాళీ చేయించి ధంసలాపురం పాఠశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నయాబజార్ కళాశాలలో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి ముంపు ప్రాంత ప్రజలను వాహనాల్లో పునరావాస కేంద్రాలకు తరలించినట్లు కలెక్టర్ తెలిపారు. అత్యవసర సమయాల్లో ఫిర్యాదు చేసేందుకు కలెక్టరేట్‌లో 1077, 9063211298 టోల్ ఫ్రీ నెంబర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఫాతిమాజోహరా, ఖమ్మం ఆర్డివో జి. నర్సింహారావు, ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, ఖమ్మం మున్సిపల్ సహాయ కమిషనర్ అనిల్‌కుమార్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల సాధనకై ఉద్యమ బాట పట్టనున్న రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులు



**ప్రజాపక్షం/వైరా:** ఎన్నో ఏళ్లుగా ఉన్న సమస్యల సాధనకై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులు నవంబర్7వ తేదీన హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిరసన ధర్నాకు పూనుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర సంఘం పిలుపు మేరకు వైరా పెన్షనర్ భవన్ నందు మండల కమిటీ సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. మండల కమిటీ అధ్యక్షులు చల్లా కృష్ణారావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధాన కార్యదర్శి మాచర్ల జయశంకర్, ఆర్థిక కార్యదర్శి సామినేని వెంకటేశ్వరరావు, సహ అధ్యక్షులు షేక్ వలిజాన్, కమిటీ సభ్యులు మాట్లాడుతూ మార్చి 2024 తర్వాత రిటైర్మెంట్ పొందిన విశ్రాంత ఉద్యోగులకు న్యాయబద్ధంగా, చట్టపరంగా చెల్లించాల్సిన ఆర్థిక ప్రయోజనాలను రిటైర్మెంట్ బెనిఫిట్స్ నేటి వరకు ప్రభుత్వం విడుదల చేయలేదని, దాని కారణంగా ఎందరో విశ్రాంత ఉద్యోగులు ఆర్థికంగా మానసికంగా ఒత్తిడులు ఇబ్బందులు తట్టుకోలేక మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు. నగదు రహిత వైద్యం అమలు చేసి హెల్త్ కార్డులను వినియోగంలోకి తేవాలని పెండింగ్‌లో ఉన్న మెడికల్ బిల్లుల నిధులను తక్షణమే విడుదల చేయాలని, దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఐదు డిఏలను వెంటనే మంజూరు చేయాలని, మూడేళ్లుగా మూలనపడి ఉన్న పిఆర్సి నివేదికను వెంటనే అమలు చేయాలని, 398 వేతనంతో నియామకం పొందిన ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని తదితర సమస్యల సాధనకై చలో హైదరాబాద్ నిరసన ధర్నా కార్యక్రమంలో పాల్గొనాలని అన్నారు. ఈ సమావేశంలో మండల కమిటీ గౌరవ అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ, గౌరవల సలహాదారులు టివి.కృష్ణయ్య సూరి, మండల కమిటీ బాధ్యులు ఎన్.పెంటయ్య, సిహెచ్‌వి స్వి.ప్రసాద్, జి.సుబ్బయ్య, కె.శారద, కె.సరస్వతి, జివి.కృష్ణారావు, ఎస్.ప్రసాద్, పి.నర్సింహారావు, మండల కమిటీ ప్రత్యేక ఆహ్వానితులు కె.జగన్నాధరావు, ఎం.వాసుదాసు, బి.పంతులు, కొంగర నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ముంపు బాధితులను పునరావాస కేంద్రాలకు తరలింపు

**- మొంథా ఎఫెక్ట్ నుంచి పగలురాత్రి ప్రజల్లోనే అధికారులు**
**- కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి, తహశీల్దార్ పిల్లి రాంప్రసాద్ సేవలు భేష్**







**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** మొంథా ఎఫెక్ట్ మొదలుకుని, మున్నేరు క్రమ,క్రమంగా ఉగ్రరూపం దాల్చింది. దీంతో మున్నేటి పరివాహక ప్రాంతాలలోని లోతట్టు ప్రాంతాలు మునకకు గురయ్యాయి. రాజీవ్‌గృహకల్పలోని టిఎన్‌జీవోస్ ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ కాలనీ, కేబిఆర్‌నగర్‌లలోకి వరద నీరు చేరింది. ఈ నేపథ్యంలో అప్రమత్తమైన మున్సిపాలిటీ, రెవిన్యూ, పోలీస్ అధికారులు అక్కడి ప్రజలను ఇండ్లనుంచి ఖాళీ చేపించారు. రోప్ సహాయంతో ఇండ్లవద్దకు చేరుకుని పంచాయతీ ట్రాక్టర్ల ద్వారా బైటికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రాంప్రసాద్ స్వయంగా నీటిలో నడుచుకుంటు వెళ్లి ఇండ్లలోని ప్రజలతో మాట్లాడి ఖాళీ చేపించారు. కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి నివాసితులను పునరావాస కేంద్రాలకు తరలించి, భోజన సదుపాయలను, ఉండేందుకు ఏర్పాట్లను పర్యవేక్షించారు. తుఫాన్ ఎఫెక్ట్ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశాల మేరకు కమిషనర్, తహశీల్దార్ పగలు రాత్రి సేవలను అందించారు. ఎప్పటికప్పుడు మున్నేటి ఉధృతిని అంచన వేస్తూ అధికారులు, సిబ్బందిని అప్రమత్తం చేశారు. ఉగ్రపరిస్థితిని బట్టి తక్షణ చర్యలు అందించిన, అధికారులకు ముంపు కాలనీల వాసులు అభినందనలను సైతం తెలపడం పనితీరుకు నిదర్శనంగా కపించింది. అలాగే యువజన సంఘం సభ్యుడు, సిపిఐ సోషల్ మీడియా ఇంచార్జ్ రెబ్బగొండ్ల గోపి స్వచ్ఛందంగా పాల్గొని సహాయక చర్యలను నిర్వహించాడు.

# రూ. 25 లక్షల కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** నియోజకవర్గ పరిధిలోనివేంసూరు మండలానికి చెందిన సుమారు రూ.25 లక్షల కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్దిదారులకు సత్తుపల్లి శాసన సభ్యురాలు డా.మట్టా రాగమయి దయానంద్ గురువారం పంపిణీ చేశారు. సత్తుపల్లి పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేంసూరు మండలానికి చెందిన 25మంది ఎస్.సి, ఎస్.టి, బిసి లబ్దీదారులకు రూ. 25,02,900 విలువ గల కళ్యాణ లక్ష్మి చెక్కులు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి మట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి బట్టి, తుమ్మల, పొంగులేటి తదితర మంత్రులు సత్తుపల్లి నియోజకవర్గానికి అధిక ప్రాదాన్యతనిస్తున్నారని, వారి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలలో దూసుకుపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో వేంసూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, వేంసూరు మండల కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/వైరా:** వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ హైదరాబద్‌లో జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ ఇందిరమ్మ పాలన సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ మహిళా సంక్షేమానికి ఇందిరమ్మ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని మరింత నియోజకవర్గ అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్‌ను గెలిపించాలని ఆయన ఓటర్లను కలిసి నవీన్ యాదవ్ గెలిపించాలని కోరారు.

# అంగన్‌వాడీ కేంద్రాల్లో వస్తువుల పంపిణీ




**ప్రజాపక్షం/వైరా:** బిజెపి ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు సుమన్‌బాబు, సిలివేరు రామకృష్ణ, రెబ్బవరం సహకారంతో బోనకల్ మండలం పెద్ద బీరవెల్లి గ్రామంలో మూడు అంగన్‌వాడీ కేంద్రాల్లో బేబి చైర్స్, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు కుర్చీలు, నీళ్ల క్యాను, పిల్లలకు పలకలు, బ్యాగులను సుమారు రూ.20వేలు విలువైన వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తల్లాడ ఎంపిడివో ఏనుగు సురేష్‌బాబు మాట్లాడుతూ ఈ సంస్థ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలో ఎంతోమందికి ఉపయోగకరంగా ఉంటున్నాయని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మాలతిదాస్, సభ్యులు కిరణ్‌బాబు, ప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌శాడీ టీచర్లు, సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# దెబ్బతిన్న పంటలను పరిశీలించిన అధికారులు



**ప్రజాపక్షం/వైరా:** వైరా వ్యవసాయ సహాయ సంచాలకులు తుమ్మలపల్లి కరుణశ్రీ గురువారం మొంథా తుఫాన్ కారణంగా పడిన వర్షానికి దెబ్బతిన్న పంటలను మండల వ్యవసాయ అధికారి మయాన్ మంజుఖాన్‌తో కలిసి పరిశీలించారు. వైరా మండలం సిరిపురం(కెజి), దాచాపురం, ముసలిమడుగు, స్నానాల లక్ష్మీ పురం గ్రామాల్లో దెబ్బతిన్న వరి పంటలను పరిశీలించి ప్రాథమిక నష్టాన్ని అంచనా వేసి పై అధికారులకి నివేదిక పంపుతామని తెలియజేశారు. వరి మడుల్లో ఉన్నటువంటి నీటిని తీసివేసి తగు జాగ్రత్తలను తీసుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు సపావత్ సైదులు, మేడా రాజేష్, వెంపటి కీర్తి, పరిటాల వెంకటనర్సయ్య, రైతులు పొట్లపల్లి నాగేశ్వరరావు, మట్టూరి నాగేశ్వరరావు, కిరణ్, మొక్కర చెన్నారెడ్డి, సత్యనారాయణ తదితర రైతులు పాల్గొన్నారు.

# త్వరలో అండర్ డ్రైనేజీని పూర్తిచేస్తాం

**ప్రజాపక్షం/ మధిర :** మధిర పట్టణంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులను త్వరలోనే పూర్తి చేస్తామని ఏజెన్సి నిర్వాహకులు వినీత్‌రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక మున్సిపాల్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వలన పనులు కొంత జాప్యం జరిగిందని తెలిపారు. డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క ఆదేశాల మేరకు ప్రజలకు ఇబ్బందులు లేకుండా త్వరలోనే పనులు ప్రారంభించి పూర్తి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో కమీషనర్ సంపత్‌కుమార్, తహశీల్దార్ రాంబాబు, డిఇ నరేష్‌రెడ్డి పాల్గొన్నారు.

# నవంబర్ తొమ్మిదిన లంబాడిల కార్తీక వన భోజనాలు

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** నవంబర్ తొమ్మిదిన లంబాడి (బంజారాల)కులస్తుల కార్తీకమాస వన భోజన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కన్వీనర్ పోరిక లచ్చిరాం నాయక్ గురువారం తెలిపారు. రఘునాథపాలెం గ్రామం సమీపంలోని మామిడి తోటలో వన భోజన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు బంజారుల కుల ముఖ్య అతిథులు, గాయకులు పాల్గొంటారని తెలిపారు. లంబాడి కులస్తులంతా హాజరై వన భోజన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

# కార్మిక వర్గం వందేళ్ల ఉత్సవాల్లో భాగస్వాములు కావాలి



**- డిసెంబర్ 26న ఖమ్మం నగరానికి తరలిరావాలి**
**- హక్కుల సాధన, పరిరక్షణ ఏఐటియూసితోనే సాధ్యం**
**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా**

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** సిపిఐ వందేళ్ల ఆవిర్భావ ఉత్సవాల్లో సంఘటిత, అసంఘటిత రంగాలకు చెందిన కార్మికులు భాగస్వాములు కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి, ఏఐటియూసి జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్‌కే సాబీర పాషా పిలుపునిచ్చారు. పట్టణంలోని పెద్దబజార్ ఏరియాలో గురువారం జరిగిన ఏఐటియూసి అనుబంధ యూనియన్ జనరల్ బాడీ సమావేశానికి ఆయన ముఖ్యాతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ ఏడాది డిసెంబర్ నెల 26వ తేదీతో సిపిఐ ఆవిర్భవించి వందేళ్లు పూర్తవుతుందని, ఈ సందర్భంగా ఖమ్మం నగరంలో జాతీయ స్థాయి శతవసంత బహిరంగ సభ నిర్వహించబోతున్నట్లు తెలిపారు. ఈఉత్సవాలకు 40 దేశాలకు చెందిన ప్రతినిధులు, దేశ నలుమూలల నుంచి కమ్యూనిస్టు పార్టీ ప్రముఖులు రానున్నట్లు చెప్పారు. జిల్లా నుండి లక్ష మందిని తరలించే విధంగా ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో కార్మిక వర్గం ఏఐటియూసి జెండా నీడలో తమ హక్కులను పరిరక్షించుకుంటూ నూతన హక్కుల సాధన కోసం పోరాడుతున్నారని, హక్కుల సాధన, పరిరక్షణ కేవలం ఏఐటియూసితోనే సాధ్యమని స్పష్టం చేశారు. అనంతరం సిపిఐ వందేళ్ల ప్రచార కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పోరెడ్డి శ్రీనివాసరెడ్డి, తరాల రాజు, నీలం మొగిలి, వెలిశాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ బాధిత రైతులకు భరోసా ఇవ్వాలి



**-సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**

**ప్రజాపక్షం/కారేపల్లి:** మొంథా తుఫాన్‌తో చేతికి వచ్చిన పంట తుడిచి పెట్టకపోయిందని, తుఫాన్ బాధిత రైతులకు కేంద్ర, రాష్ట్రాలు భరోసా కల్పించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. గురువారం ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలో పంటలను జాన్ వెస్లీ నాయకత్వంలో సిపిఎం బృందం పంటలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో 10 జిల్లాల్లో తుఫాన్‌తో పంటలు తీవ్రంగా నష్టపోయాయన్నారు. తుఫాన్‌తో వీచిన గాలులు, వర్షానికి పంట పొలాలు నీటితో మునగటం, నేలవారటం జరిగిందన్నారు. రాష్ట్రంలో తీతకు వచ్చిన పత్తి పంట చేనులోనే వర్షానికి తడిసి ముద్దైందన్నారు. రాష్ట్రంలో 30వేల ఎకరాలలో వరి పంటకు నష్టం వాటిల్లిందనారు. తుఫాన్‌తో రైతులు అతాలాకుతలం అవుతున్న కేంద్ర, రాష్ట్ర పాకులు నేటికి స్పందించకపోవడం విచారకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పంట నష్టంపై విచారించి కేంద్రానికి నివేదిక పంపాలన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతుల విషయంలో తాత్సర్యం చేయకుండా వెంటనే ఎకరాకు రూ 50వేల పరిహారం ఇచ్చేలా నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వర్షానికి తడిసి పంటలను మార్కెట్ రేటు ప్రకారం కొనుగోలు చేసి రైతు మనోధైర్యం చెయకుండా చూడాలన్నారు. తుఫాన్ నష్టంపై సరిగా స్పందించకుంటే బాధితులతో పాటు, రైతులను సమీకరించి ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు అబ్బాస్, రమావత్ శ్రీరాంనాయక్, స్కైలాబ్ బాబు, ఎర్ర శ్రీనివాసరావు, మెరుగు రమణ, నవీన్‌రెడ్డి, మండల కార్యదర్శి కె నరేంద్ర, నాయకులు కరకపల్లి రాయమల్లు, రావూరి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఫలించిన గుర్తింపు సంఘం కృషి

**- అండర్ గ్రౌండ్ అన్‌ఫిట్ కార్మికులకు సూటబుల్ ఉద్యోగాలు**
**- వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్**



**ప్రజాపక్షం/భద్రాద్రికొత్తగూడెం :** సింగరేణిలో అండర్ గ్రౌండ్ అన్‌ఫిట్ కార్మికులకు హోదా, జీతాలు ఏ మాత్రం తగ్గకుండా సూటబుల్ ఉద్యోగాలు ఇవ్వాలని కోరుతూ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ చేసిన కృషి ఫలించిందని, ఇందుకు సింగరేణి యాజమాన్యం అంగీకరించి ఆదేశాలు జారీచేసిందని ఏఐటియూసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గుర్తింపుసంఘం ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ వెల్లడించారు. మార్చి 218 నుండి మొదలు 2025 జూలై వరకు జరిగిన కార్పోరేట్ మెడికల్ బోర్డులో అన్‌ఫిట్ అయిన మైనింగ్ స్టాఫ్, ట్రేడ్ మెన్స్‌కు సర్వేస్‌లో జరలర్ మజ్దూర్, జనరల్ అసిస్టెంట్ లకుసూటబుల్ ఉద్యోగాల కోసం మెడికల్ పరీక్ష నిర్వహిస్తారన్నారు. ఇందు కోసం నవంబర్ 30 లోపు దరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. టిబిజికేఎస్ కంటే ముందు గుర్తింపు సంఘంగా ఉన్న సమయంలో అనారోగ్యంతో మెడికల్ అన్‌ఫిట్ అయిన మైనింగ్ స్టాఫ్, ట్రేడ్స్ మెన్‌లకు సర్వీసులో సూటబుల్ ఉద్యోగాలు ఇచ్చే వారిని కానీ 2018 నుండి దానిని నిలిపివేసి జనరల్ మజ్దూర్ కేటగిరి వన్‌లో పోస్టింగ్‌లు ఇచ్చారని, దీంతో కార్మికులు మానసింకగా, ఆర్థికంగా ఇబ్బందులు పాలయ్యారని చెప్పారు. అప్పటి గుర్తింపు సంఘం అవలంభించిన విధానాల వల్ల సింగరేణి కార్మిక వర్గానికి తీరని అన్యాయం జరిగిందని చెప్పారు. 2023 గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటియూని అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గుర్తింపు సంఘంగా గెలిచిన తర్వాత కార్మికులు శ్రేయస్సు కోసం ఇచ్చిన వాగ్ధానాల్లో భాగంగా యాజమాన్యంపై ఒత్తిడి తెచ్చి 2024 నవంబర్ 28న జరిగిన డైరెక్టర్ ఫా స్థాయిస్ట్రక్చర్ కమిటీ సమావేశంలో, 2025 మార్చి 07న సిఅండ్ ఎండి స్థాయి సమావేశంలో పట్టుబట్టి గత ఒప్పందాన్ని అమలు చేయాలని డిమాండ్ చేసినట్లు చెప్పారు. యాజమాన్యం దీనిపై అంగీకరించి ఒక కమిటీని వేసి పరిష్కారం చేసే పరిష్కరించేందుకు అంగీకరించినట్లు తెలిపారు. కమిటీ నివేదిక ప్రకారం, వర్కర్స్ యూనియన్ పోరాటంతో సింగరేణి యాజమాన్యం గురువారం ఆదేశాలు జారీ చేసిందన్నారు. గుర్తింపు సంఘం ఎన్నికల్లో సింగరేణి కార్మికులు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేసేందుకు కృషి చేస్తుందని చెప్పారు. కొన్ని కార్మికసంఘాలు అనవసరపు విమర్శలు చేస్తూ కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్నాయని పేర్కొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి



**ప్రజాపక్షం/కల్లూరుః** కొనుగోలు కేంద్రాలలో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని జాయింట్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి రైతులను, కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలను కోరారు. మిల్లర్లు రైతులు నష్టపోకుండా ఉండేందుకు డ్రైయర్ లను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. కల్లూరులోని మార్కెట్ కమిటీ ఆవరణలో గురువారం ఆయన ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ రైతులు హార్వెస్టర్లు కోత కోసే సమయంలో నిబంధనలు తప్పనిసరిగా పాటించేటట్లు చూడాలని తెలిపారు. హార్వెస్టర్లు పద్ధతి ప్రకారం కోస్తే రైతుకు న్యాయం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో గన్ని బ్యాగులు, కాంటాలు బ్లాక్ బోర్డులు రికార్డులు తప్పనిసరిగా ఉండాలని కొనుగోలు కేంద్రంలో పరికరాలను అన్నిటిని వాడుకోవాలని జిల్లాలో ఇప్పటికే 56 లక్షల గన్ని బ్యాగులు సిద్ధంగా ఉన్నాయని, కొనుగోలు కేంద్రాల నుంచి ప్రతిరోజూ గ్రామపంచాయతీ అధికారులు సమాచారాన్ని తహశీల్దార్ కి ఎప్పటికప్పుడు అందించాలని ప్రతి గింజను రైతులు వద్ద నుంచి కొనుగోలు చేస్తామని అన్నారు. ఏ గ్రామంలో ధాన్యం ఆ గ్రామంలోని కొనుగోలు కేంద్రాల వారు కొనుగోలు చేయాలని తెలిపారు. ఇబ్బందులు ఉంటే 1077 కు టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, మార్కెటింగ్ జిల్లా అధికారి ఎంఏ ఆలీం, మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజాదేవి, వ్యవసాయ శాఖ అధికారిని రూప తహశీల్దార్ సాంబశివుడు, పసుమర్తి చందరావు, సివిల్ సప్లై డిటి నరేష్, మార్కెట్ కమిటీ కార్యదర్శి సత్యనారాయణ, సూపర్వైజర్ జగదీష్ లతోపాటు రైతులు పాల్గొన్నారు.

# సిపిఐ శతాబ్ధి ఉత్సవాలను జయప్రదం చేద్దాం



**ప్రజాపక్షం/చర్ల :** భారత్ గడ్డపై సిపిఐ ఆవిర్భవించి డిసెంబర్ 26 నాటికి వందేళ్లు పూర్తవుతుందని, ఈ సందర్భంగా ఖమ్మం నగరంలో జరిగే శతవసంత ఉత్సవాల ముగింపు సభకు భారిగా తరలి జయప్రథం చేద్దామని ఆపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వర రావు అన్నారు. ఇందులో భాగంగా గురువారం చర్లలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం కల్లూరి మాట్లాడుతూ 1925వ సం. డిసెంబర్ నెలలో సిపిఐ కన్పూరులో ఆవిర్భవించిందని చెప్పారు. ఈ డిసెంబర్ 26 నాటికి పార్టీ ఆవిర్భవించి నూరేళ్ళు నిండుతోందని, ఇందు కోసం దేశవ్యాప్తంగా శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారని చెప్పారు. డిసెంబర్ 26న ఖమ్మంనగరంలో భారీ బహిరంగ సభ ఉందని, ఈ సభకు 40 దేశాల నుండి ప్రతినిధులు హాజరవుతున్నారని చెప్పారు. ఈ బహిరంగ సభకు పెద్ద ఎత్తున హాజరై జయప్రథం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు అడ్డగర్ల తాతాజీ, మండల కార్యదర్శి నూపా పోతయ్య, మండలసహాయ కార్యదర్శులు కోటి ముత్యాల రావు, చల్లా లక్ష్మీ నారాయణ, మండల కార్యవర్గ సభ్యులు కోడిరెక్కల రాజారావు, కట్టం నాగేశ్వరరావు, కోటా శంకర్, మోట్ల ఆదిలక్ష్మీ , వెంకటేశ్వర్లు, శ్రీను, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆరోగ్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**ప్రజాపక్షం/భద్రాచలం :** మొంథా తుపాను ప్రభావంతో వాతావరణలో పూర్తి మార్పులు చోటు చేసుకుని తేమ పరిస్థితి ఏర్పడిందని, దీనిని దృష్టిలో పెట్టుకుని గిరిజన విద్యార్థుల ఆరోగ్యాలపట్ల వార్డెన్లు, హెచ్‌ఎంలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ గురువారం ఒక ప్రకటలో తెలిపారు. తుపాన్ ప్రభావంతో జిల్లాలోని మారుమూల గ్రామాల్లో అత్యధిక వర్షం పడుతోందని, ఆయా ప్రాంతాల్లో గల వసతి గృహా విద్యార్థులు నీటి కాల్వలు, చెరువుల వద్దకు వెళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యాలయాల్లో అవసరమైన మందులు సిద్ధంగా ఉంచుకోవాలని, పాఠశాల, వసతి గృహా, కిచెన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు.పిల్లలకు కాచి చల్లార్చిన నీటిని మాత్రమే ఇవ్వాలని అన్నారు.

# పోలీసుల విధులపై విద్యార్థులకు అవగాహన



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా గురువారం కొత్తగూడెం 3టౌన్ పోలీస్ స్టేషన్లో విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు ఓపెన్ హౌస్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి రెహమాన్ మాట్లాడుతూ పోలీస్ అమర వీరుల వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులను భాగస్వాములను చేసేందుకు అక్టోబర్ 31వ తేది వరకు చేపట్టే కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా అమర వీరులను స్మరించుకోవడం మన అందరి బాధ్యత అన్నారు. పోలీసులు వినియోగించే వస్తువులపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలన్నారు. ఇందులో భాగంగా బాంబ్ నిర్వీర్యం చేసే విధానాన్ని వివరించారు. క్లూస్ టీమ్ వాటిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రజలు సైబర్ నేరాల భారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. నేరానికి గురైతే వెంటనే ఫిర్యాదు చేసే విధానాలను అర్థమయ్యే రీతిలో వివరించారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సిఐ వెంకటేశ్వర్లు, కొత్తగూడెం 3టౌన్ సిఐ కరుణాకర్, అడ్మిన్ అర్ఐ లాల్‌బాబు, భరోసా సెంటర్ ఎస్సై అరుణ, క్లూస్ టీమ్ అధికారులు, డాగ్ స్క్వాడ్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన పత్తిని పరిశీలించిన అధికారులు



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో రైతులు ఆరబెట్టిన పత్తి ని గురువారం అధికారులు, ప్రజాప్రతినిధులు పరిశీలించారు. మార్కెట్ కు తీసుకొచ్చిన పత్తి తడవటంతో పరిశీలించారు. పత్తి తేమ శాతం ను పరిశీలించగా దాదాపు 50 శాతం వచ్చింది. రైతులకు పత్తి తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకుని తేమ శాతం వచ్చేలా చూసుకోవాలని అధికారులు సూచించారు. మార్కెట్ యార్డ్ లో ఉన్న తేమ శాతం పరికరం ను రైతులు సద్వినియోగంము చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు సతీష్, మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు. వ్యవసాయాధికారి యం.రాధ. ఏఈవో అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# అలుగు వాగులతో అష్ట కష్టాలు



**ప్రజాపక్షం/కల్లూరుః** తుఫాను ప్రభావంతో మండల పరిధిలోని తాళ్లూరు, వెంకటాపురం, మధ్య అలుగు వాగు, కల్లూరు లక్ష్మీ పురం మధ్య పెద్ద చెరువు అలుగు వాగులు వద్ద గత మూడు రోజుల నుంచి కురుస్తున్న తుఫాను ప్రభావంతో వర్షాలకు అలుగు వాగు ప్రవహిస్తూ ఉండటంతో ప్రవహిస్తూ ఉండటంతో లక్ష్మీ పురం, కల్లూరు మధ్య రాకపోకలను పోలీస్ మున్సిపాలిటీ రెవెన్యూ వారు రాకపోకలను స్తంభింపజేశారు. పోలీస్ రెవెన్యూ మున్సిపాలిటీ వారు అలుగు వాగుల వద్ద పహారా ఉంటున్నారు భారీ వర్షాల వల్ల ప్రతి సంవత్సరం ప్రతిసారి అలుగువాగులు వద్ద వరద ఉధృతికి రాకపోకలు నిలిచిపోవడం వలన ప్రజలు తరచూ వరద ఉధృతి తో ఇబ్బందులు పడుతున్నారు. అలుగు వాగులు వద్ద వంతెనలు నిర్మించాలని ఆయా గ్రామాల ప్రజలు ప్రభుత్వాన్ని ప్రజా ప్రతినిధులను కోరుతున్నారు.

# సహాయక చర్యల్లో ఆపద మిత్రలు కీలక పాత్ర : కలెక్టర్

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** మొంథా తుఫాన్ సహాయక చర్యల్లో ఆపద మిత్రలు కీలక పాత్ర పోషించారని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. విపత్కర సమయంలో ప్రజలను అప్రమత్తం చేసి సహాయక చర్యల్లో చురుగ్గా పాల్గొనేందుకు ప్రతి మండలానికి కొంత మంది ఆపద మిత్రలను ఎంపిక చేసి వారికి అవసరమైన శిక్షణను గతంలో అందించామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 300 మంది యువతను ఆపద మిత్రలుగా ఎంపిక చేసి శిక్షణనిచ్చామన్నారు. ఖమ్మం జిల్లా మున్నేరు పరివాహక ప్రాంతంలో గల లోతట్టు ప్రాంతాలైన సారధినగర్, బొక్కలగడ్డ, అగ్రహారం కాలనీ, వెంకటేశ్వర నగర్, పద్మావతి కాలనీలలో మొంథా తుఫాన్ సందర్భంగా శిక్షణ పూర్తి చేసుకున్న ఆపద మిత్రలు బుధ, గురువారాల్లో మున్నేరు లోతట్టు ప్రాంత ప్రజలను చైతన్యపరుస్తూ పునరావాస కేంద్రాలకు తరలించడంలో పూర్తిగా సహాయ




సహకరాలను అందించారన్నారు. ప్రజలకు తుఫాన్ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేస్తూ జిల్లా అధికారులతో కలిసి ఆపద మిత్రలు సహాయక చర్యల్లో చురుగ్గా పాల్గొన్నట్లు కలెక్టర్ తెలిపారు.

# రైతులు పంటల పరిరక్షణ, సమీకృత వ్యవసాయంపై దృష్టి సారించాలి

**- తుపానుకు దెబ్బతిన్న పంటలను పరిశీలించిన కలెక్టర్**



**ప్రజాపక్షం/భద్రాద్రికొత్తగూడెం :** రైతులు పంటల పరిరక్షణ, సమీకృత వ్యవసాయంపై దృష్టి సారించి నష్టాలను తగ్గించుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం ్ధరువారం మండల పరిధిలోని తంగిళ్ల తండాలో తుపాను ప్రభావంతో దెబ్బతిన్న వరి, పత్తి, ఇతర పంటలను స్వయంగా పరిశీలించారు. ఈసందర్భంగా రైతు రైతు గాంధీకి చెందిన వరి పొలాన్ని సందర్శించి సమీక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పొలంలో నీరు అధికంగా నిల్వ ఉండటం వల్ల పంట మరింత నష్టాన్నికి గురయ్యే అవకాశం ఉందని,వెంటనే నీటిని తొలగింమచాలని, వరి కొతను త్వరితగతిన చేపట్టాలన్నారు. పంటనష్టాన్ని తగ్గించుకోవడమే కాకుండా రైతుల ఆర్థిక స్థితి దెబ్బతినకుండా చూడటం అత్యవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. పత్తి పంట పూర్తయిన వెంటనే రైతులు మునగ పంటపై దృష్టి సారించాలని, జిల్లాలో చాలా మంది రైతులు మునగసాగు ద్వారా అధిక లాభాలు ఆర్జిస్తున్నారని అన్నారు. వరి సాగు చేస్తున్న రైతులు, నీటి సౌలభ్యం ఉన్న రైతులు సగం భూమిలో ఆయిల్ పామ్ సాగు చేయాలని, తద్వారా దీర్ఘ కాలిక లాభాలు పొందవచ్చన్నారు. అనంతరం కలెక్టర్ సమీకృతవ్యవసాయాన్ని రైతులకు వివరించారు. వ్యవసాయం పట్ల సృజనాత్మక దృష్టితో ముందుకు సాగుతూ పంటలతోపాటు కౌజు పిట్టల పెంపకం, మేకల పెంపకం,గేదెలు,చేపలు పెంపకం,కూరగాయలు సాగు వంటి అనుబంద జీవనోపాదులను అభివృద్ధి చేసుకోవడం ద్వారా రైతులు ఆదాయం పొందవచ్చన్నారు. రైతు సంక్షేమ కోసం ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని, ప్రతీ రైతు సమస్యకు త్వరితగతిన పరిష్కారం కల్పించేందుకు జిల్లా పరిపాలన కట్టుబడి ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయశాఖాధికారి బాబూరావు,ఏడిఏ లాల్ చంద్, వ్యవసాయ శాఖ అధికారి అన్నపూర్ణ, సంబంధిత శాఖల అధికారులు, రైతులు తదితర రైతులు పాల్గొన్నారు.

# బట్టిపట్టే చదువుకు స్వస్తి

**-నెల రోజుల పాటు ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం**
**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ప్రతి విద్యార్థి బట్టిపట్టి చదివే విధానానికి స్వస్తి పలికి రీడింగ్ స్కిల్స్ పెరిగేలా ఉపాధ్యాయులు బోధన పద్ధతిని మెరుగుపరిచేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఖమ్మం నగరంలోని ఎన్ఎస్‌పి రోడ్డులోని ఎన్ఎస్‌పి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్నం మూడు గంటల నుండి నాలుగు గంటల వరకు నిర్వహించే ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమం అమలును జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులను తిరుగుతూ విద్యా బోధనను గమనించారు. రెండు, మూడు తరగతి గదిలో విద్యార్థులను ఎలా ఉన్నాయి రైమ్స్ అని అడిగారు. బోర్డుపై అక్షరాలను వ్రాసి వాటి యొక్క ఉచ్చారణను విద్యార్థులను అడిగి కలెక్టర్ సామర్థ్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి విద్యార్థికి చదివే సామర్థ్యం కల్పించాలనే లక్ష్యంతో ప్రత్యేకంగా ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. విద్యా ప్రమాణాల పెంపుదలతో విద్యార్థులకు మంచి భవిష్యత్తు లభిస్తుందన్నారు. విద్యార్థులకు ముందుగా చదవడం, చదివింది అర్థం చేసుకోవడం అనే నైపుణ్యాలు రావడం చాలా కీలకమన్నారు. నెల రోజుల పాటు ప్రతి రోజు విద్యార్థి గంట సేపు చదివే సామర్థ్యంపై అభ్యాసన చేసేలా సాంకేతిక పరిజ్ఞానంతో ఒక బుక్‌లెట్ తయారు చేయడం జరిగిందన్నారు. బుక్‌లెట్‌లో ఉన్న అంశాలను తూచ తప్పకుండా ఉపాధ్యాయులు ఫాలో అవుతూ పిల్లలు చదివే సామర్థ్యం పెంపొందేలా కృషి చేయాలన్నారు. ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమ పర్యవేక్షణకు ఒక యాప్ తయారు చేశామని దీనిని యుడిఐఎస్‌తో అనుసంధానం చేయడం వల్ల ఎటువంటి డాటా ఎంటీ అవసరం ఉండదని, ప్రతి బుధవారం విద్యార్థి రీడింగ్ స్కిల్స్ ఏ స్థాయిలో ఉన్నాయో (అక్షరాలు, పదాలు, వ్యాఖ్యలు) అప్‌డేట్ మాత్రం చేయాలన్నారు. ఆంగ్ల అక్షరాలను ఫోనెటిక్ సౌండ్‌తో సహా నేర్పేలా కోర్సు డిజైన్ చేశామన్నారు. ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెడితే ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం పరిపూర్ణంగా అమలు చేయవచ్చని, నెల రోజుల తర్వాత ప్రతి విద్యార్థి కనీసం ఒక పేరాగ్రాఫ్ చదివి అర్థం చేసుకునే స్థాయికి చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమం ప్రతి రోజు పాఠశాల సమయాల్లోనే ప్రాథమిక తరగతి విద్యార్థులకు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఎంవో ప్రవీణ్, హెడ్ మాస్టర్‌లు, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యత

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** విద్య, వైద్యం, సామాజిక సేవా రంగాల అభివృద్ధికి కమ్మ మహాజన సంఘం ప్రాధాన్యతనిస్తుందని సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొల్లు రఘుసత్యనారాయణ, చావా రాము లు తెలిపారు. సమాజంలో ఉన్న సమస్యలను వెలుగులోకి తీసుకు రావడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని వారి సేవలకు సంఘం ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. గురువారం స్వర్ణ భారతి కమ్మ వారి కళ్యాణ మండపంలో జర్నలిస్టులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం చేపట్టిన సేవా కార్యక్రమాలు, విద్యార్థుల కోసం స్కాలర్‌షిప్‌లు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ నిర్మాణం, ఆరోగ్య, రక్తదాన శిబిరాలు, నిరుపేదలకు ఆర్థిక సాయం వంటి కార్యక్రమాల గురించి వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ అభివృద్ధి లక్ష్యంగా సంఘం కృషి చేస్తుందని మీడియా సహకారం మరింత పెడితే ప్రజాప్రయోజన కార్యక్రమాలను మరింత విస్తరించగలమన్నారు. పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ మీడియా, సంఘాలు పరస్పర అవగాహనతో ముందుకు సాగితే సమాజానికి మేలు చేకూరుతుందన్నారు. జర్నలిస్టులకు సంఘం మద్దతునివ్వడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్య



క్షులు కర్నాటి రమాదేవి, జాయింట్ సెక్రటరీ వజ్జా శ్రీనివాసరావు, కోశాధికారి తుళ్లూరి నిర్మలకుమారి, కార్యవర్గ సభ్యులు తుమ్మలపల్లి నాగేశ్వరరావు, మేదరమెట్ల స్వరూపరాణి, డాక్టర్ పోతినేని భూమేశ్వరరావు, మోత్కూరి సత్యనారాయణ, నల్లమల ఆనంద్, నంబూరి సత్యనారాయణ ప్రసాద్, కోలేటి నవీన్, తాళ్లూరి మురళికృష్ణ, బండి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. సమావేశ అనంతరం పాత్రికేయులతో ఆత్మీయంగా మమేకమై భవిష్యత్తు సేవా కార్యక్రమాల రూపకల్పనపై చర్చించారు. సమాజ అభివృద్ధి దిశగా మీడియా, సంఘం కలిసి ముందుకు సాగాలనే సంకల్పాన్ని నాయకులు వ్యక్తం చేశారు.

# నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**-పంటలను పరిశీలించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ**



**ప్రజాపక్షం/రఘునాథపాలెం :** మొంథా తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం రఘునాథపాలెం మండల పరిధిలోని వర్షాల వల్ల నష్టపోయిన పంటలను సిపిఎం ప్రతినిధి బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ మాట్లాడుతూ తుఫాన్ కారణంగా జిల్లాలో మిర్చి, వరి, పత్తి రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. తక్షణమే అధికార యంత్రాంగం పంట నష్టాన్ని అంచనా వేసి పరిహారం చెల్లించాలన్నారు. గతేడాది మిర్చి సాగు చేసి నష్టాల పాలైన రైతులు పంట మార్పిడి చేసి ఈ ఏడాది మండలంలో పత్తి పంటను ఎక్కువగా సాగు చేశారన్నారు. అకాల వర్షాలతో పత్తి పంటకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. ఎకరానికి రెండు, మూడు క్వింటాళ్ల దిగుబడి కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు. ఇప్పుడు మొంథా తుఫాన్‌తో వరి పంటకు కూడా తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. వెంటనే ప్రభుత్వం నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అబ్బాస్, రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీరాంనాయక్, స్కైలాబ్‌బాబు, జిల్లా కమిటీ సభ్యులు ఎస్. నవీన్‌రెడ్డి, షేక్ మీరాసాహెబ్, ఇమామ్, నరేష్, షరీఫ్, రహీం తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రేతలు అరెస్ట్, రిమాండ్

**ప్రజాపక్షం/సత్తుపల్లి:** చెడు స్నేహాలకు అలవాటు పడిన మైనర్ బాలుడు, కిష్టారం గ్రామానికి చెందిన సతీష్ కుమార్‌లు తాగుడు, గంజాయికి అలవాటు పడి గుర్తు తెలియని వ్యక్తుల వద్ద గంజాయిని చిన్న ప్యాకెట్లలో కొనుక్కొని గంజాయిని పీల్చుతూ, అమ్మకాలు కొనసాగిస్తూ నాటకీయంగా పోలీసులకి చిక్కారు. గురువారం సిఐ శ్రీహరి తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని కిష్టారం గ్రామానికి చెందిన సతీష్ కుమార్, మైనర్ బాలుడు ఇరువురు చెడు స్నేహలతో గంజాయికి అలవాటు పడి ఆంధ్రఒరిస్సా బోర్డర్ లో గంజాయి అమ్ముతారని తెలుసుకొని ఈ నెల 25న రాత్రి ఆంధ్ర ఒరిస్సా బోర్డర్ లోని ఆవులపాక వెళ్ళి అక్కడ గంజాయి అమ్మే భగవాన్ అనే వ్యక్తి వద్ద అరకిలో గంజాయి ని కొనుక్కొని వేంసూరు రోడ్డులోని శివార్లలో గల వైకుంట ధామం వద్దకు వెళ్ళి గంజాయిని పీల్చి, మరలా గంజాయి కొనుక్కొని రావటానికి డబ్బులకొరకు మిగిలిన గంజాయి ఎవరికైనా అమ్ముదామని ఇద్దరూ కలిసి వారివద్ద మిగిలిన గంజాయిని తీసుకొని మోటార్ సైకిల్ టాంక్ కవర్ లో పెట్టుకొని వెళుతుండగా, పోలీసులు వాహానాలు తనిఖీ చేయుచుండగా వారిని చూసి, భయముతో పారిపోబోతుండగా పోలీసులు వారిని పట్టుకిని, వారి వద్ద 100 గ్రాముల గంజాయి, ఒక మోటార్ సైకిల్ ను స్వాధీన పరచుకున్నట్లు తెలిపారు. అదే విధంగా పట్టుబడిన వారిపై ఎన్.డి.పి.సి యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి, సత్తుపల్లి కోర్టు నందు హాజరుపరచినట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గంజాయి నిరోధక చట్టం లో భాగంగా ఎవరైనా వ్యక్తులు గంజాయి కొన్నా, అమ్మినా, గంజాయి పీల్చినా కానీ వారిపై పిడి కేసులను నమోదు చేస్తామని సిఐ తెలిపారు. అదే విధంగా గంజాయి సమాచారంను పోలీసు వారికి అందజేస్తే తగిన రివార్డు ఇవ్వబడుతుందని, వారి పేర్లు గొప్యంగా ఉంచబడునన్నారు.

# నీట మునిగిన పంటల పరిశీలన



**ప్రజాపక్షం/రఘునాథపాలెం :** భారీ వర్షంతో నీట మునిగిన పంటలను మం డల వ్యవసాయ అధికారి కె. ఉమామహేశ్వరరెడ్డి పరిశీలించారు. గురువారం మండలంలో పలు గ్రామాల్లో ఏవో ఉమా మహేశ్వరరెడ్డి పర్యటించి మొంథా తుఫాన్ ప్రభావంతో నీట మునిగిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ తుఫాన్ ప్రభావం వల్ల మండలంలో 300 ఎకరాల్లో వరి పంట నీట మునిగి నష్టం వాటిల్లినట్లు ప్రాథమికంగా గుర్తించామన్నారు. మిగిలిన పంటలకు పాక్షికంగా నష్టం వాటిల్లినట్లు తెలిపారు. పాపటపల్లి, చిమ్మపుడి ప్రాంతాల్లో వరి పంటకు ఎక్కువగా నష్టం వాటిల్లిందన్నారు. భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలను పూర్తి స్థాయిలో గుర్తించి ఉన్నత అధికారులకు నివేదిక అందిస్తామని తెలిపారు.

# ఇంటిగ్రేటెడ్ హెల్త్ ఇన్ఫర్మేషన్‌పై ప్లాట్ఫామ్‌పై సమీక్ష




**ప్రజాపక్షం/ఖమ్మం వైద్యవిభాగం:** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ ఛాంబర్‌లో జిల్లా ప్రోగ్రాం అధికారులతో ఇంటిగ్రేటెడ్ హెల్త్ ఇన్ఫర్మేషన్ ప్లాట్ఫామ్‌పై జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిణి డాక్టర్ బి కళావతిబాయి గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. కమీషనర్, వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, డైరక్టర్ ఆఫ్ హెల్త్ వారి ఆదేశానుసారం జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ ద్వారా అందుతున్న సేవలు ఆన్లైన్ పోర్టల్‌లో నమోదు చేస్తున్నప్పటికీ జిల్లాలోని ప్రవేట్ ఆసుపత్రుల ద్వార లబ్దిదారుల వివరాలు, లభిస్తున్న సేవలు కూడా ఆన్లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని, ప్రవేట్ ఆసుపత్రుల, మేనేజింగ్ డైరక్టర్‌ల డేటాను సేకరించాలని, అందుకుగానూ ప్రవేట్ ఆసుపత్రుల నిర్వాహకులు, ఓనర్లు, మేనేజింగ్ డైరక్టర్ వివరాలు, పేరు, కాంటాక్ట్ నంబరు, ఆధార్, మెయిల్ ఐడి, పుట్టినతేది మొదలైన వివరాలు అందించాలని, దీంతో పాటు లాబ్ టెక్నిషియన్, ఫార్మసిస్ట్‌ల వివరాలను కూడా గూగుల్ స్ప్రెడ్ షీట్‌లో వెంటనే నమోదు చేయాలని, కాబట్టి ప్రవేట్ ఆసుపత్రుల మేనేజింగ్ డైరక్టర్‌లు ఆరోగ్య నిర్వాహణ సమాచార వ్యవస్థలో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బందికి సహకరించి వివరాలు పంపించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిణి బి కళావతి బాయి తెలిపారు. సమీక్షలో జిల్లా అదనపు డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చందునాయక్, జిల్లా మాస్ మీడియా అధికారి వి సుబ్రహ్మణ్యం, స్టాటస్టికల్ ఆఫీసర్ నవీన్‌కుమార్, డిఎస్ఓ వేణుమాధవ్ తదితరులు పాల్గొన్నారు.